నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 14-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:82 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

ఊబిలో దున్న
ఎలిచిన రాజన్న
ప్రగతి సున్న

ఆత్మలు రెండు
వ్యక్తి ముఖాలు రెండు
మంచి చెడులు

జీవం సహజం
కల్తీ మానవ సృష్టి
స్వయం పతనం

నల్ల కలువ
డిస్కోచక్రవర్తి
దాదాకు పాల్కే

ఇసుక మేట
హరితాల వాటిక
కను మరుగు

- రేడియమ్
సెల్: 9291527757

శ్రీనివాస్

భూములకొరకెవరొచ్చిన
కలెక్టర్ డిఎస్పీ సహా నెట్టిరి !
పొలాలెంట పరుగుతీసి
అధికారుల తరిమి కొట్టిరి !
ఫార్మా కంపెనీ కొరకు
భూసేకరణ బుగ్గి !
రైతాగ్రహంగా మారి
రగిలె పొగిలే అగ్గి !

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

ఈనెల 16 నుంచి మూడు దేశాల పర్యటనకు వెళ్లనున్న మోదీ..

56 ఏళ్ల తర్వాత గయానాకు భారత ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 13మోదీ ముందుగా నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈనెల 16 - 17 తేదీల్లో నైజీరియాలో పర్యటిస్తారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

నైజీరియా పర్యటనను ముగించుకొని ప్రధాని బ్రెజిల్ పర్యటనకు వెళ్లనున్నారు. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్‌లోని రియోడిజనీరో నగరంలో జరగనున్న జీ-20 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. గతేడాది జీ-20 సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆ సదస్సుకు బ్రెజిల్ వేదికైంది. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లులా డా సిల్వా ఆధ్వర్యంలో నిర్వహించే ఉ20 సమ్మిట్‌లో ప్రధాని పాల్గొంటారు. ఈ సమ్మిట్‌లో పలువురు ప్రపంచ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.

బ్రెజిల్ పర్యటన ముగించుకొని ప్రధాని మోదీ గయానాకు వెళ్లనున్నారు. గయానీస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు గయానాలో పర్యటించనున్నారు. 56 ఏళ్ల తర్వాత (1968 తర్వాత) భారత ప్రధాని ఒకరు గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో గయానా అధ్యక్షుడు మొహమ్మద్ అలీతో మోదీ చర్చలు జరపనున్నారు. ఇతర సీనియర్ నాయకులతోనూ సమావేశంకానున్నారు. గయానా పార్లమెంట్‌లోనూ ప్రసంగించనున్నారు. అదేవిధంగా భారతీయ ప్రవాసుల సమావేశంలోనూ మోదీ ప్రసంగిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక్కడ జరిగే రెండవ CARICOM--ఇండియా సమ్మిట్‌లో కూడా మోదీ పాల్గొంటారని తెలిపింది. CARICOM సభ్యదేశాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు.

పెళ్లి బస్సు నదిలో పడి 14 మంది మృతి.. ప్రాణాలతో బయటపడ్డ వధువు

న్యూఢిల్లీ, నవంబర్ 13పొరుగు దేశం పాకిస్థాన్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది . ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, వధువు మాత్రం ప్రాణాలతో బయటపడింది.

గిల్గిట్-బాల్టిస్తాన్ లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

సుమారు 25 మందితో వెళ్తున్న బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి నదిలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 14 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 10 మంది కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో వధువు ఒక్కటే ప్రాణా లతో బయటపడినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె గిల్గిట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా అధికారులు భావిస్తున్నారు.

తెలుగు భాషలో సమగ్రమైన పదకోశం అవసరం- న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్

'కొత్త కథలు' కథా సంపుటిని ఆవిష్కరిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్. చిత్రంలో డా॥ ఆళ్ళ రామకృష్ణారెడ్డి, వంశీ రామరాజు, ఓలేటి పార్వతీశం, ఉపకులపతులు వెద్దండ నిత్యానందరావు, సూర్యధనంజయ్ తదితరులు.

తెలుగు భాషలో సమగ్రమైన పదకోశం అవసరం ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ అన్నారు. ఇటీవలే పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మాతృభాషలో తీర్పులు అనువాదం చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల వారి భాషలకు చెందిన పదకోశం సమగ్రంగా ఉన్నందున అక్కడ తీర్పులు త్వరితం అనువాదం అవుతున్నాయని అన్నారు. ఫిర్యాదుదారులు తమ భాషలో తీర్పులు తెలుసుకోవడం అవసరమన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వంశీ ఇంటర్నేషనల్ ఇండియా సంస్థల నిర్వహణలో 52 మంది కథా రచయితలు రాసిన 'కొత్త కథలు-6వ భాగం' ఆవిష్కరణ సభ ఆ సంస్థల నిర్వాహకులు కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, డాక్టర్ తెన్నేటి సుధాదేవి ఆధ్వర్యంలో జరిగింది. 'కొత్త కథలు' సంపుటిని లాంఛనంగా డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి (అమెరికా)కు అంకిత మిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ కె. లక్ష్మణ్ హాజరై కథా సంపుటిని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. వాస్తవాన్ని కథల రూపంలో అందించే రచయితలు సమాజ హితానికి దోహదపడతా రన్నారు. నేడు అత్యధిక కేసులు ఫ్యామిలీ కోర్టులో ఉండటానికి కారణం సమాజానికి సరైన దిశానిర్దేశం లేకపోవడం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ సమాజ జీవితానికి మనిషి జీవితానికి సంబంధం తెలిపేదే కథ అన్నారు. భారతీయ సాహిత్య చరిత్ర కథతోనే ఆరంభం అయిందన్నారు. ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య నిత్యానందరావు, నాట్యగురువు ప్రసన్న రాణి, జర్నలిస్ట్ మా శర్మ, దర్శకుడు రేలంగి నర్సింహారావు, జె.వి.పబ్లికేషన్స్ నుంచి జ్యోతి వలబోజు తదితరులు పాల్గొన్నారు. గ్రంథ స్వీకర్త డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనకు తెలుగు సాహిత్యం అంటే విపరీత అభిమానం అని, అమెరికాలో స్థిర నివాసంగా ఉన్నా సినారె, వంశీ సంస్థల సంపుటిల ప్రచురణకు సహకారం అందిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో తొలుత అలనాటి నటీ జమున సంస్మరణలో గాయనీ ఆకునూరి శారద (అమెరికా) సహ గాయకులు రామకృష్ణ, సాయి మేఘన, తుషార నిలయ తదితరులచే జమున నటించిన సినిమా పాటల విభావరి అందరిని అలరించింది.

శ్రీవారి ఆలయంలో వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

తిరుపతి, నవంబర్ 13: కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువఝామున 4.30 నుంచి 5.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారని వివరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారికి హుండీకి రూ. 3.81 కోట్లు ఆదాయం

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 61,446 మంది దర్శించుకోగా 21,374 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.81 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

బుల్ డోజర్ల సంస్కృతిపై సుప్రీం కోర్టు అసహనం



-మీరే అనమతులిస్తారు , మీరే కూల్చేస్తారు
-ఇదెక్కడి న్యాయం ..అధికారులు తీరుపై మండిపాటు
-నిందితులైతే ఇళ్లు కూల్చేస్తారా
-బల్ డోజర్ పంపడం మతం ఏమిటి
-న్యాయ విచారణ జరగాల్సిందే
-అన్ని విచారణలు పూర్తి అయిన తర్వాత
-అవసరమైతే తగిన నిర్ణయం తీసుకోవచ్చు
-ఇకపై దేశ వ్యాప్తంగా అధికారులు హద్దు దాటితే
-కోర్టు ధిక్కారంతో పాటు జీతంలోంచి బాధితులకు నష్ట పరిహారం ఇస్తాం
-బుల్డోజర్ కూల్చివేతలపై సుప్రీం కోర్టు దర్మాసనం కీలక తీర్పు

న్యూఢిల్లీ, నవంబర్ 13 దేశవ్యాప్తంగా జరుగుతున్న బుల్డోజర్ కూల్చివేతలపై సుప్రీం కోర్టు బుధవారం కీలక తీర్పు ఇచ్చింది. యూపీ సహా పలు ప్రాంతాల్లో బుల్డోజర్ల కూల్చివేత విషయంలో పిటిషన్లపై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అనంతరం ధర్మ సనం సంచలన తీర్పును వెల్లడించింది.

పిటిషన్లపై వాదనల సందర్భంగా ధర్మాసనం.. అధికారులు న్యాయ నిర్మేతలు కారని తలంటింది. కేవలం ఆరోపణలతో ఏకపక్షంగా పౌరుల ఇళ్లు కూల్చివేయడం రాజ్యాంగ చట్టాన్ని, అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘిస్తుందని వివరిం చింది. కార్యనిర్వాహక వర్గం, అధికారులు చట్టవిరుద్ధంగా ఆస్తులను నిర్ధారించి కూల్చివేయడం సరికాదని సుప్రీం కోర్టు చెప్పింది. నిందితులపై ఎలాంటి చర్యైనా ముందు న్యాయ మైన విచారణ జరగాలని సుప్రీంకోర్టు పేర్కొంది. అధికారులు ఆస్తులను లీగల్, ఇల్లీగల్ అని నిర్ధారించడం తగదని సుప్రీం కోర్టు బుధవారం తీర్పు చెప్పింది.

నిందితులైతే బుల్డజర్‌లు పంపుతారా

నిందితుల ఇళ్లను బుల్డజర్లతో కూల్చడం సరికాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో నిందితుల ఇళ్లను కూల్చే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. కూల్చివేతలకు మతంతో సంబంధం ఉండకూడదని తెలిపింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ యాక్షన్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది.

సరైన విధానం పాటించకుండా ఇల్లు కూల్చడం రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పింది.కూల్చివేతలకు 15 రోజుల ముందస్తు నోటీసులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించింది.. నోటీసులను మూడు నెలల్లోపు డిజిటల్ పోర్టల్‌లో ఉంచాలని కోరింది. కూల్చివేతలు తప్పనిసరి అయితే దానికి తగిన కారణాలు చెప్పాలని పేర్కొంది. నోటీసులను తప్పనిసరిగా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపాలని ఆదేశించింది.. కూల్చివేతలను తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయాలని అధికారులను కోరింది.. కూల్చివేత చివరి అస్త్రంగా మాత్రమే వాడాలని తేల్చి చెప్పింది.. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని హెచ్చరిం చింది. అధికారుల జీతం నుంచి జరిమానాలు వసూలు చేస్తామని, ఆ మొత్తాన్ని బాధితులకు నష్ట పరిహా రంగా అందిస్తామని ధర్మాసనం తేల్చింది.

నాగారంలో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్, నవంబర్ 13: రాష్ట్రంలో హైడ్రాకూల్చివేతలు కొనసాగుతున్నాయి. తాజాగా మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా రెండు బృందాలుగా ఏర్పడి కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. రాంపల్లి సమీపంలోని రాజ్ సుఖ్ నగర్ కాలనీలో మెయిన్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేస్తున్నారు. భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, హైడ్రా అధికారులు కూల్చివేతలు కొసాగిస్తుండటంతో సామాన్యుల్లో ఆందోళనలు నెలకొంటున్నాయి. ఏ అర్ధరాత్రి వచ్చి జేసీబీలో మా ఇండ్లు కూల్చి వేస్తారేమోనని భయాందోళనలకు గురవుతున్నారు.

వాయువు లా..!

లోపలికి బయటికి
వస్తూ పోతుంటే ప్రాణం ఉన్నట్టు..
ఆ ప్రహసనం ఆగిపోతే
కదల్లేక చతికిలపడ్డట్టు..
వాయువా..! నువ్వో మాయవి..
దేవుడు కనిపించడు..
నువ్వూ కనిపించవు..
దేవుడిని బతికిస్తున్న మనిషికి
నువ్వు ప్రాణ దాతవు..
నిజానికి నువ్వే దేవతవు..
వాయువా..!
నువ్వో నిరుపమాన నిరాకారివి..
రంగు .. రుచి.. రూపం..
వాసన ఏదీ లేకున్నా..
అన్నింటికీ నువ్వే మూలం..
బరువు.. కొలతలు
ఏవీ తెలియకపోయినా
చలనానికి నువ్వే కరచాలనం..
నిన్నోసారి చూడాలని ఉంది..
అల్లుకుపోయి
అలాయి బలాయి
తీసుకోవాలని ఉంది..
నా పిచ్చిగానీ..
నువ్వే కదా నాలో జీవ పదార్థానివి..
నువ్వేకదా ప్రాణ ప్రదాయినివి..
వాయువా..!
నువ్వు అతీత శక్తికి ప్రతీకవి..
వెదురు గుండెల్లో ప్రవహించి
ఎన్నెన్నో మధుర గీతాలవుతావు..
పిల్ల తెమ్మెరలా పయనించి
ప్రతి ఎదలో పులకరింతలవుతావు..
దారులన్నీ దాటుకుంటూ
పువ్వుపువ్వును తాకుకుంటూ
శ్వాసలనిండా పరిమళమవుతావు..
వాయువా..!
నువ్వు సర్వాంతర్యామివి..
నా ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా
నాలో అణువణువు నిండి ఉంటావు..
ఒక్కసారి వదిలి వెళ్ళిపోతే
మళ్లీ నా పక్కకు తిరిగైన చూడవు..
వాయువా..! జననం నువ్వే..
మరణం నువ్వే..!!
జనన మరణాల
కారణం నువ్వే..!

-సంగెవేని రవీంద్ర
99871 45310

ఎయిర్‌పోర్ట్‌లో భారీగా హెరాయిన్ సీజ్

న్యూఢిల్లీలోని ఐజీఐ ఎయిర్‌పోర్ట్‌లో డ్రగ్స్ కలకలం సృష్టించింది. బ్యాంకాక్ నుంచి కౌలాలంపూర్ మీదుగా న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 3కి చేరుకున్న భారతీయ ప్రయాణికుడిని నుంచి భారీగా హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు.

ప్రయాణికుడి అనుమానాస్పద కార్యకలాపాలను చూసిన, విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారుల బృందం అతన్ని ఆపాలని నిర్ణయించుకుంది. సోదాలో, హెరాయిన్ పట్టుబడింది. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని ఢిల్లీ కస్టమ్స్ (ఎయిర్‌పోర్ట్ అండ్ జనరల్) అధికారులు తెలిపారు. అతనిపై డ్రగ్స్ హెరాయిన్ స్మగ్లింగ్ కేసు నమోదైంది.

సుమారు రూ.29.28 కోట్ల విలువైన 7.321 కిలోల అనుమానిత వైట్ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గ్రీన్ ఛానల్ దాటి ఇంటర్నేషనల్ అరైవల్ హాల్ ఎగ్జిట్ గేట్ వైపు వెళుతుండగా ఆగిపోయారని అధికారులు తెలిపారు. సోదాల్లో ప్రయాణికుడి ట్రాలీ బ్యాగ్‌లో నుంచి ఏడు ఆకుపచ్చ పాలిథిన్ ప్యాకెట్లలో ప్యాక్ చేసిన వైట్ కలర్ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణీకుడు ఔఆఖూ చట్టం, 1985లోని వివిధ నిబంధనలను ఉల్లంఘించాడు. ప్రయాణికుడిని ఎన్‌డిపిఎస్ చట్టం, 1985 సెక్షన్ 43 (బి) కింద అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రజాకవి కాళోజీకి కెసిఆర్ ఘన నివాళి

హైదరాబాద్, నవంబర్ 13:ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. మహోన్నతమైన తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక గరిమను ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

తెలంగాణ సమాజం కోసం కాళోజీ పడిన తపన, వారందించిన పోరాట స్ఫూర్తి, మలిదశ ఉద్యమంలో అనంతర బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఇమిడివున్నదని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కాళోజీ కృషి ని, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. తోటి మనిషి క్షేమాన్ని కోరుకోవడం, సబ్బండ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయడం ద్వారానే వ్యక్తులుగా, ప్రభుత్వాలుగా కాళోజీ కి మనం అందించే ఘన నివాళి అని కేసీఆర్ అన్నారు.

ప్రజా గొంతుక.. ధిక్కార ప్రతీక కాళోజీ- కేటీఆర్

ప్రజా గొంతుక.. ధిక్కార ప్రతీక కాళోజీ అని కేటీఆర్ అన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మలిచి, మాటల తూటాలతో ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని ధారబోసిన యోధుడు మన కాళన్న అని కేటీఆర్ అన్నారు . కవిగా, రచయితగా సమాజంలోని అన్యాయాలకు, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు పరితపించిన అక్షర తపస్వి కాళోజీ నారాయణ రావు అని కొనియాడారు. తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) కేసీఆర్ గారు తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించారని గుర్తుచేశారు.. వైద్య విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టారని అన్నారు. వరంగల్‌లో సుందరమైన కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించారని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా కాళోజీ అందించిన స్ఫూర్తి, చేసిన సేవలు సదా స్మరణీయమని అన్నారు.

"అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు" అంటూ సగర్వంగా చాటిన తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణ రావును హరీశ్‌రావు కొనియాడారు.



బాలభారతానికి శాపంగా మారుతున్న పోషకాహారలోపాలు !

భారత తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, న్యాయవాది, రచయిత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం వేడికగా ప్రతి ఏట దేశవ్యాప్తంగా 1957 నుంచి "బాలల దినోత్సవం లేదా బాల దివస్" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. జాతిపిత గాంధీని అన్నగా భావించడంతో జవహర్‌లాల్ నెహ్రూను పిల్లలు ముద్దుగా "చాచా నెహ్రూ" అని పిలుచుకునే వారని మనకు తెలుసు. బాలల పట్ల అవ్యాజమైన ప్రేమను, వారి పరిపూర్ణ వ్యక్తిత్వవికాసానికి అవసరమైన నిర్బంధ ఉచిత విద్యను కల్పించి, బాలల హక్కులను పరిరక్షిస్తూ రేపటి భావిభారత పౌరుల అభ్యున్నతికి పునాదులు వేయగలిగారు. 1855లో బాలల ఫిలిమ్ సొసైటీని స్థాపించి పిల్లల ఇతివృత్తంగా సినిమాలు రావాలని కోరుకున్న ఘనుడు మన నెహ్రూ. బాలల సమ్మిళిత అభివృద్ధిని కాంక్షిస్తూ అన్ని వర్గాల పిల్లల సమగ్రాభివృద్ధిని కోరుకొని ఆ దిశగా అడుగులు వేశారు. బాలల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఏట 20 నవంబర్ రోజున "ప్రపంచ బాలల దినం", 01 జూన్ రోజున "అంతర్జాతీయ బాలల దినం" నిర్వహించడం పరిపాటి అవుతున్నది. నెహ్రూ మరణానంతరం భారత పార్లమెంట్ తీసుకున్న తీర్మానం ప్రకారం 14 నవంబర్‌న బాలల దినం జరుపుకోవడం ప్రారంభమైనది. చాచా నెహ్రూ 14 నవంబర్ 1889న జన్మించారని మనకు తెలుసు.

బాలభారతాన్ని వేధిస్తున్న సమస్యలు:

నేటి భరతమాత బిడ్డలు, రేపటి ఉజ్వల భవిత కలిగిన అన్ని వర్గాల భారత బాలలకు ఉచిత విద్య, వైద్యం, హక్కుల పరిరక్షణ, కనీస అవసరాల కల్పన, పారిశుద్ధ్యం జరిగినప్పుడే రేపటి భారతం అభివృద్ధి దిశగా ఎదుగుతుంది. స్వతంత్ర భారత శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న భారతంలో బాలల సమస్యలు ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. అందరికీ విద్య అందడం లేదు. పేదరికంలో మగ్గుతూ పోషకాహారానికి దూరం అవుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ మనల్ని వెక్కిరిస్తున్నది. బాలల అక్రమ రవాణా సంక్షోభం దినదినం పెరుగుతున్నది. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన ఉచిత విద్య కలగానే మిగిలిపోయింది. వీధి బాలలు నేటి డిజిటల్ భారతాన్ని వెక్కిరిస్తున్నారు. బలవంతపు భిక్షాటన మన కళ్ల ముందు జడలు విప్పుతోంది. బాలికలను అక్రమ రవాణా చేసి బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించుతున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎండమావులే అవుతున్నాయి. ప్రమాదకరమైన పరిశ్రమల్లో చిన్నారుల భవిష్యత్తు మడి మసిబొగ్గు అవుతున్నది.

నేటి బాలల నిర్లక్ష్యం రేపటి భారతానికే పెనుశాపం:

నేటి ప్రతి చిన్నారి రేపటి ఓ అద్భుత నిధి. భావిభారత బాలల పెంపకం, విద్య, పోషకాహారం, బాలల హక్కులు, ఆరోగ్యం లాంటి పలు సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నేటి బాలల దినోత్సవ వేడికలు వినియోగించబడాలి. రేపటి భారత చరిత్రను ప్రభావితం చేయగల నేటి చిన్నారుల నిర్లక్ష్యం దేశానికే పెను శాపంగా మారుతుందని కోలుసుకోవాలి. బాలల దినోత్సవ వేడికగా పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం అనాదిగా జరిగుతోంది. విద్యాలయాల్లో పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్, ర్యాలీలు, వ్యాసరచన, ప్రసంగాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం, చిన్నారుల భవిష్యత్తుకు పెద్దలు కంకనబద్ధులు కావడం జరగాలి.

బాల్యం ఓ అద్వితీయ భాగ్యం. బాల్య దశలో పిల్లల్ని స్వేచ్ఛగా కలలు కనినిద్దాం, వాటి సాకారానికి దోహదపడదాం. తోటలో మొక్కలు మన భారతావనిలో బాలలు. వారిని సుగంధానికి పువ్వులుగా వికసించడానికి కావలసిన పెట్టుబడిని పెట్టడం మన పౌరసమాజ కనీస బాధ్యత. రేపటి భారతానికి వారే అమూల్య వనరులు, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వగల పౌరులు. నేటి బాలల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం అందరూ కలిసి పిల్లల తలరాతను మార్చి భరతమాత సంతోషానికి కారణం అవుదాం, పిల్లల్ని పువ్వుల్లో పెట్టి పెంచుకుందాం, వారి స్వచ్ఛమైన చిరునవ్వుకు కారణం అవుదాం. చిన్నారుల భవితకు భరోసానిద్దాం.

(14 నవంబర్ "బాలల దినోత్సవం " సందర్భంగా)

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

చురక

ఆత్మీయులే బినామీలు
అమాత్యుల కాంట్రాక్టులు
అభివృద్ధి పనులల్లో
అవినీతి కాంటాక్టులు
నిస్వార్థం ఎవరికుంది
నిన్న నేడు అంతా గదే
పవర్ లోనా ఎవరున్నా
ప్రతిఒక్కరు స్వార్థ హృదే

-వేల్పుల నారాయణ
9440433475

నేటి కందం- నేటికి అందం

పరమాత్ముని సత్కృపతో
తరచుగ లోతైనయట్టి తత్వశతంబుల్
మెరయుచు నుండును గావున
జరుపంగావలయు తత్వ శాస్త్ర దినంబున్ !!
(నవంబర్ 14 ప్రపంచ

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 14-11-2024

సామాన్యుడు

సంపద అంతా సామాన్యునిదే
శ్రమ పడేది అతడే-
దేశాన్ని నడిపేది అతడే
రాజకీయం తెలియదు
కవిత్వం సాహిత్యం తెలియదు-
అతడు సామాన్యుడు
అతడే నిజమైన వారసుడు
దేశ ఓటరు-

ఆకాశం ఎత్తు ఎగరడం తెలియదు
సాగరం లోతు తెలియదు -
పంట, పైరు సంపద తెలుసు
అతడు
దుఃఖంలో ఉన్నాడు
కన్నీళ్లు కార్చి కార్చి
భూమి తడిసిపోతున్నది
దేశంలో లక్షల కోట్ల సంపద
కొందరి హస్తాలలో

దోపిడీ జెండా
ఎగరేస్తున్న
దోపిడీ సామ్రాజ్యంలో అతడు
మర్రి చెట్టు నీడలో మల్లెతీగ-
సువాసనలు ఇవ్వడం
సుగంధం చల్లడమే తెలిసినవాడు
కన్నీళ్లు తెలిసిన వాడు
అతడి మనసు అమావాస్య-
మనసు ఆకాశమే కానీ
నక్షత్రాలు మెరువవు
అంతా చీకటి -
వెన్నెల మరిచిపోయిన వాడు
వెలుగు
దరి చేరనివాడు

సూర్యుడు ఒక్కడే
రేపటి ఉదయానికి నాంది అని
ఆశతో ఉన్నవాడు
అతడే
నేటి సామాన్యుడు-

-సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

సీతాన్వేషణ.. ఓ అపరాధ పరిశోధన

తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఉపకులపతి, కవి పండితుడు ఆచార్య అనుమాండ్ల భూమయ్య విరచిత పద్య కావ్యం **"సీతాన్వేషణము"**. ఆటవెలది, తేటగీతి ఛందోబద్ధంగా 228 పద్య రత్నములలో సంధించిన పరమార్థ శోధనా కావ్యం యిది. శ్రీమద్రామాయణంలోని అరణ్య, కిష్కింధ, సుందర కాండల్లోని గాథయిది. రామాయణ కథ తెలిసిన వారందరికీ సీతాపహరణ ఘట్టం పట్ల అవగాహన వుంటుంది. శ్రీరాముడు, లక్ష్మణ, సీతా సమేతంగా, వనవాసంలో వుండగా పర్ణశాలనుండి రావణుడు సీతామాతను అపహరించుకునిపోతాడు. మాయలేడి వేటలో వున్న రాముడికి ఈ విషయం తెలియదు. తెలిసి ఖిన్నుడవుతాడు. సీతాన్వేషణ ప్రారంభమవుతుంది. ఆ మహారణ్యంలో ఎవరు అపహరించుకునిపోయారో.. ఎటువైపుగా వెళ్ళారో.. ఎవరై వుంటారో అంతు చిక్కని పరిణామం.

ఈ రోజుల్లో ఒక మనిషి కిడ్నాప్‌కి గురవుతే కనిపెట్టడానికి కావలసినంత విషయ పరిజ్ఞానం వుంది. సీసీ కెమెరాలువున్నయి... పోలీసు జాగిలాలు వున్నయి.. సెల్‌ఫోన్ టవర్ సాక్ష్యాలున్నాయి. పకడ్బందీయైన నేర పరిశోధక వ్యవస్థ వుంది. మరి ఆ రోజుల్లో.. అందులోను సీత అపహరింపబడ్డది ఓ మహారణ్యంలో. ఈ ఆలోచన నుండి భూమయ్య మేధస్సును తొలిచిన కథ **"సీతాన్వేషణము"** తెలిసిన కథే అయినా కొత్త కోణంలో దర్శించడం.. తార్కికంగా విశ్లేషించడం.. ఇలా జరిగి వుంటుందిలే అని పాఠకుల్ని నమ్మేలా విస్మయుల్ని చేయడం అనుమాండ్ల వారికి కొత్తేం కాదు. యిదివరలో భూమయ్య వెలువరించిన 'కబంధ మోక్షము', "మకర హృదయము", "పారిజాతాపహరణము'' ''కైవల్య'' పద్య కావ్యములను అధ్యయించిన వారికి బాగా బోధ పడే విషయం ఇది. కావ్య సృజనలో అను మాండ్ల వారి పరిశోధనా భిలాష ద్యోతమవుతుంది. 'సీతాన్వేషణ ము'' కథా ఘట్టాన్ని ఓ అపరాధ పరిశోధనలా తీర్చిదిద్దిన తీరు పఠికులను అబ్బురపరుస్తుంది.

సీతను అపహరించుకు పోయిందెవరు? శ్రీరాముడు అంతకు ముందు వేలాది రాక్షసులను సంహరించాడు. వాళ్ళవల్ల సీతకు ఆపద సంభవించిందా? ఎవరి నడగాలి? ఎదురుగా కనిపిస్తున్నవి చెట్లు, జంతువులు. వాటిని అడిగితే



ప్రతులకు: మనస్విని దేవి
ఫ్లాట్ 519, బ్లాక్-ఏ
అపురూప జగపతి హైట్స్
ఆదర్శ్‌నగర్, ఉప్పల్,
హైదరాబాద్- 500 039
సెల్:8897073999

జవాబులేదు. తననే మాటి, మాటికి చూస్తున్న లేళ్ళను రాముడు అడిగాడు "సీత ఎక్కడ వుంది" అని, రాముని ప్రశ్న విన్న ఆ లేళ్ళు లేచి దక్షిణంవైపు నడువసాగాయి. వదే, వదే ఆకాశంవైపు, క్రిందికి చూస్తున్నాయి. ఆకాశమార్గంలో సీత అపహరింపబడి దక్షిణంవైపు కొని పోబడిందన్నది వాటి

ఈ రోజుల్లో ఒక మనిషి కిడ్నాప్‌కి గురవుతే కనిపెట్టడానికి కావలసినంత విషయ పరిజ్ఞానం వుంది. సీసీ కెమెరాలువున్నయి... పోలీసు జాగి లాలు వున్నయి.. సెల్‌ఫోన్ టవర్ సాక్ష్యాలున్నాయి. పకడ్బందీయైన నేర పరిశోధక వ్యవస్థ వుంది. మరి ఆ రోజుల్లో..

హృదయం. ఈ విషయం గ్రహించిన రామలక్ష్మణులు దక్షిణం వైపు నడువసాగారు నీ తాన్వేషణలో రామునికి దొరికిన మొట్ట మొదటి 'క్లూ' ఇది అంటారు భూమయ్య.

దారిలో జటాయువు కనిపించి, రావణాసురుడు సీతనపహరించాడని, అడ్డుకోబోతే తన రెక్కలను నరికాడని చెప్పి ప్రాణాలు వదుల్తాడు. యిది రామునికి దొరికిన రెండవ 'క్లూ'.

మధ్య మార్గంలో రామలక్ష్మణుల వల్ల శాపవిమోచనం కలిగి తిరిగి గంధర్వ రూపం సంతరించుకున్న కబంధుడు కలిసి సీత జాడను వెదకి పెట్టగలిగిన వాడు సుగ్రీవుడని.. అతనితో స్నేహించమని.. అతడు నివసిస్తున్న ఋష్యమూక పర్వతం చేరుకునే మార్గాన్ని సవివరంగా చెప్తాడు. ఇది రామునికి లభించిన మూడవ 'క్లూ'.

సుగ్రీవుని కలుకున్న రామలక్ష్మణులకు సీతను తాను వెదికి పెడుతానన్న సుగ్రీవుని మాట నమ్మకం కలిగించింది. దీంతో రాముడు స్వయంగా చేసిన సీతాన్వేషణ ఆగింది. ఆ బాధ్యతను సుగ్రీవుడు తీసుకుని తన వానర సైన్యాన్ని నాలుగు దిక్కులకు పంపాడు. అంగదుడు నాయకుడుగా దక్షిణ దిశకు వెళ్ళిన వానర సైన్యంలో హనుమంతుడు వున్నాడు. హనుమంతుడి పట్ల నమ్మకం కలిగిన రాముడు అతడికి తన అంగుళీయక మిచ్చాడు. సీతాన్వేషణ గావిస్తున్న అంగదాదులకు సంపాతి ఎదురవుతాడు. ఈ సంపాతి ఎవరో కాదు... జటాయువుకి స్వయానా సోదరుడు. సంపాతి తన దివ్య దృష్టితో దర్శించిన వివరాలు అంగదాదులకు తెలియజే స్తాడు. రావణుడి నివాసం 'లంక' అని.. అది సముద్ర మధ్యలో వుందని.. యిక్కడికి వంద యోజనాల దూరంలో వుందనీ.. లంకలో సీత రాక్షస స్త్రీల కావలిలో క్షేమంగా వుందనీ ఆ వివరాల సారాంశం.. సంపాతి ద్వారా సీత ఎక్కడవుందో స్పష్టమవుతుంది. ఇది నాల్గవ 'క్లూ'.

రామాంగుళీయకంతో హనుమంతుడు లంకకు పోయి సీతను ప్రత్యక్షంగా దర్శించుకున్నాడు. రాముడి ఉంగరాన్ని హనుమంతుడు సీతకిచ్చాడు. రాముడికివ్వమని సీత తనకిచ్చిన చూడామణిని గ్రహించాడు. ఈ విషయాన్ని రాముడితో విన్నవించాలని మనసుతో రాముని సన్నిధికి చేరుకున్నాడు.

శరీరమిక్కడ సీత దగ్గర.. హృదయమక్కడ రాముని దగ్గర. ఇదెలా సాధ్యం? ఈ రోజుల్లో సెల్‌ఫోన్ 'వాట్స్ ఆప్' సాయంతో యోజనాల దూరాన్ని కూడా ఛేదించి ఎవరికైనా ప్రత్యక్షంగా దర్శించవచ్చు... సంభాషించవచ్చు. ఆ రోజుల్లో మాధ్యమం 'మనసు' అంటారు అనుమాండ్ల.

ఈ విధంగా నీతాన్వేషణ ఫలించింది అంటు ముక్తాయిస్తారు కావ్యకర్త అనుమాండ్ల భూమయ్య.

ఒక మనిషి తప్పిపోతే తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేస్తుండగా.. ఎప్పుడో.. ఎవరి ద్వారానో ఏదో ఒక్కొక్క విషయం తెలియడం.. చివరకు ఆ వ్యక్తి జాడను కనిబెట్టడం అన్నది లోకంలో జరిగే అంశం. నేటి కాలంలో సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో తప్పిపోయిన వ్యక్తిని సులభంగా గుర్తించగల పోలీసు యంత్రాంగం వుంది. మరి ఆ రోజుల్లో గుర్తించడమెట్లా?

మానవ సంచారం లేని అడవుల్లో, దారులు లేని అడవుల్లో సీత కోసం రాముడు జరిపిన అన్వేషణలో అరణ్యంలో కొన్ని ఆధారాలు లభించాయి.. ప్రకృతి సహకరించింది.. జంతువులు తోడుగా నిలిచాయి. ఇదీ అనుమాండ్ల భూమయ్య మనసులోని ఆలోచన. ఆ ఆలోచనకు అక్షర రూపమే 'సీతాన్వేషణ' కావ్య రచన.

"సీతాన్వేషణము" కావ్యసారాంశాన్ని ఈ క్రింది నాలుగు పద్యాల్లో నిక్షిప్తం జేసి అట్ట వెనుక అందంగా ముద్రించారు.

''శూన్య వర్ణశాల జూచె శ్రీరాముడు
పర్ణశాల చుట్టుపట్ల జూచె
చూచినట్టి చోట్ల జూచె శ్రీరాముడు
కంటి కెచట సీత కానరాదు.

వెదకె రాముడు సీతకై వెంటనంటి
వచ్చు లక్ష్మణుగూడి ఆ వనము లెల్ల.
సీత కానరాదు, సుగ్రీవు చెంతనున్న
హనుమ అన్వేషణాతపమ్మందె ఫలము.

మురిసె రాముగన్న మృగ సమూహమెల్ల
మురిసెనచటి జటాయువు, మురిసినాక
బంధు, డా పక్షిరాజు సంపాతి మురిసె,
రాము నరసిన వన వృక్ష రాజిమురిసె.

ఇట్లు సీత జాడ తెలియనెడద పాల
కదలి పొంగ, తరంగముల్ కదలి వచ్చి
మోమున చెలంగెనో యన రాముడొప్పె,
ప్రసవణ గిరి పుష్ప సంపదల పొంగె."

ఆచార్య అనుమాండ్ల భూమయ్య కావ్య పఠనం ఓ దివ్యానుభవం. మధురానుభూతి.

పద్య ప్రియులకు భూమయ్య అందిస్తున్న అపురూప కానుక ''సీతాన్వేషణము''. చద వండి.. అనుభూతించండి..

-రమణ వెలమకన్ని
సెల్: 9866015040

పుస్తక సమీక్షలు

అందరికీ ఉపయోగపడే "భారతీయుల వ్యక్తిత్వ నిర్మాణం"

బాగా నచ్చిన పుస్తకం "భారతీయుల వ్యక్తిత్వ నిర్మాణం" జీవితం లక్ష్యాలు సమిష్టి నాయకత్వం ఈ పుస్తకం. ఏ వయసులోని వారైనా చదివి తనను తాను తీర్చిదిదుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పుస్తకం రాయడానికి బిఎస్ రాములు ఆయన అనుభవాలు అధ్యయనంతో పాటు అనేక గ్రంథాలను చదివి వారి రచన శైలిని చర్చించిన అంశాలను పరిశీలించారు. ఈయన తెలుగు పుస్తకాలు మాత్రమే చదివారు అనుకుంటే పొరపాటు. అంతర్జాతీయంగా బాగా పేరున్న పుస్తకాలు ఉదాహరణకి టి హార్వెకర్ థింక్ రిచ్ టు గెట్ రిచ్ , నెపోలియన్ హిల్ రచించిన థింక్ అండ్ గ్రో రిచ్ రీచ్ దాడ్ పూర్ డాడ్, ది మిలియనీర్ నెక్స్ట్ డోర్ వంటి పుస్తకాలు చాలా చదివారు. ఈ పుస్తకాన్ని చాలా అద్భుతంగా రచించారు . ఈ పుస్తకంలో మొత్తం ఐదు అధ్యాయాలు ఉన్నాయి. మొదటి అధ్యాయంలో ఆధునిక విద్యా వ్యక్తిత్వ వికాసం పారడైమ్ షిఫ్ట్ అను గుణాత్మక మార్పు శిక్షణతో వ్యక్తిత్వ వికాసం అనుభవంతో వ్యక్తిత్వ వికాసం అనుకరణతో వ్యక్తిత్వ వికాసం.

చిన్నప్పుడు వ్యక్తితో వికాసంలో పాజిటివ్ నెగిటివ్ సలహాలు అనేక కోణాల్లో వ్యక్తిత్వ వికాసం ఆవశ్యకత వ్యక్తిత్వంలో సంస్కారం సంస్కృతి ఇంగిత జ్ఞానం, అమ్మానాన్నలు, కుటుంబ వ్యవస్థ, వ్యక్తిత్వాల సమన్వయం, భార్యాభర్తలు కుటుంబం, జీవితం అన్ని దశల్లో ప్రశంస ప్రోత్సాహం ఆవశ్యకత అనే అంశాలను చర్చించారు

ఇక రెండవ అధ్యాయంలో దేశీయ దృక్పదాలు, వ్యక్తిత్వ వికాసం, జీవితం లక్ష్యాలు, వ్యక్తిత్వ వికాసంలో యోగా ధ్యానం, వ్యక్తిత్వ వికాసంలో లక్ష్యాల పాత్ర, 50 ఏళ్ల తర్వాత మన పిల్లలు మన సమాజం, ప్రతి క్షణం కొత్తదే అనే అంశాలను చర్చించారు

మూడవ అధ్యాయంలో ఇన్నీరియా రిటీ కాంప్లెక్స్ పరిష్కార మార్గాలు ఇల్లు వదిలి ప్రపంచాన్ని చుట్టి రండి, గుర్తింపు సమస్య, ఐడెంటిటీ క్రైసిస్ గురించి చాలా చక్కగా వివరించారు

నాలుగవ అధ్యాయంలో వ్యక్తిత్వం లో స్నేహాలు, అప్పులు, పొదుపు, ఆవశ్యకత, మంచి శత్రువుగా మారే క్రమం పిరమిడ్ అవకాశాలు సంవన్నులుగా ఎదగడానికి వ్యక్తిత్వ వికాసం సంవన్నుల వ్యక్తిత్వ వికాసం సంవన్నుల వ్యక్తిత్వం వికాసం ఎంటర్ప్రెన్ యు వర్షిప్ కస్టమర్ స్వభావాలు ఎంప్లాయ్ ఎంప్లాయర్ వ్యక్తిత్వాలు ఎంటర్ ప్రేయర్ షిప్ కస్టమర్ వ్యక్తిత్వం ఎంటర్ప్రైజర్షిప్ మైండ్ సెట్ మార్చుకోవడం గురించి వివరించారు

ఐదవ అధ్యాయంలో కలిసి పని చేయడం ముఖ్యం వ్యక్తులుగా సాధించలేని లక్ష్యాలు ఉద్యమాల ఆవశ్యకత, ఉద్యమాలతో వ్యక్తిత్వ వికాసం నమ్మకాలతో వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు

ఆరవ అధ్యాయంలో నాయకత్వంగా ఎదగడం ఏది నాయకత్వం కాదు తెలుసుకో నిన్ను నీవు మార్చుకో అంటారు. పలు సేవా రంగాల ద్వారా నాయకత్వంగురించి వివరించారు

ఆయన ఎదిగే క్రమంలో అందుబాటులో లేని పుస్తకాలు అమెరికా వెళ్ళినప్పుడు తెచ్చుకొని చదివి ఇప్పుడు ఎదుగుతున్న వారికి ఉపయోగపడేలాగా చాలా అద్భుతంగా రాశారు. ఆయన అనేక ఒడిదుడుకుల నుండి జీవితం నేర్పిన పాటల నుండి ఎదుగుతూ రావడం జరిగింది . ఇదే విషయాన్ని వ్యక్తిత్వ పుస్తకం ఆవిష్కరిస్తూ గద్దర్ ఇదే మాట అన్నాడు.

మన జీవితం ఒక ప్రవహించే పాట జీవితం ఒక జీవనది ఎన్నో ఉపనదులు కలుస్తాయి

చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలు ఉన్నప్పటికీ చాలా స్వేచ్ఛగా పెరుగుకుంటూ వచ్చారు కానీ ఇప్పటి మధ్య తరగతి ఉద్యోగులు తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకి వీరి అంత స్వేచ్ఛ ఇవ్వటం లేదు . పరీక్షలు అంటూ కోచింగ్ అంటూ చదువు చదువు అని వారిలో సృజనాత్మక ప్రక్రియకు తావు లేకుండా చేస్తున్నారు అని ఈ పుస్తక ఆవిష్కరణ సభలో వారిలాగా తల్లిదండ్రులు స్వేచ్ఛ ఇవ్వాలి అని గద్దర్ చెప్పాడు. ఇప్పుడు యువతరానికి ముళ్లబాటను తొలగించి చక్కని తారు రోడ్డు సిమెంట్ రోడ్డు వేసినట్లుగా ఎన్నో గ్రంథాలు అనుభవాలు అందుబాటులోకి వచ్చాయి. ఇది యువతరానికి అందించిన గొప్ప అవకాశం మరి ఇప్పుడు యువతరం వారిని మించి ఎదగాలి అని ఆశిస్తున్నారు . దానికి అనుగుణంగానే ఈ గ్రంథాన్ని బి ఎస్ రాములు రచించాడు అని చెప్పవచ్చు.



ప్రతులకు:
బి.యస్.రాములు
సెల్:8331966987

చీపురు కట్టలు ఒక్కొక్క పుల్ల చాలా దట్టంగా ఉండి ఉడ్చడానికి ఉపయోగపడి చెత్తంతా వేరు చేసినట్టు రకరకాల గ్రంథాలు చదివి ఈయన సేకరించిన సమాచారం ఈ పుస్తకం రూపంలో ఉంది దీన్ని చదివి . మన మైండ్ లోని చెత్తని తొలగించుకోవచ్చు.

ఈ పుస్తకం చదువుతున్నప్పుడు ఒక మంచి నీళ్లు తాగుతున్న అనుభూతి కలుగుతుంది

అతి రుచిగా ఉండదు చప్పగా ఉండదు కానీ ఆరోగ్యానికి మంచిది. టెన్షన్ ని తగ్గిస్తుంది వాటర్ అలాగే ఈ పుస్తకం కూడా.

ఈయన ఈ పుస్తకంలో ఒక నవలను సినిమాలో సంక్షిప్తంగా కథా పరిచయం చేసినట్టు పలు పుస్తకాలు రావాల్సిన అంశాలను ఈ గ్రంథంలో క్లుప్తంగా చెప్పడం జరిగింది.

ఈ పుస్తకం చాలా సరళ భాషలో ఉంది.

స్వేచ్ఛ సమానత్వం ఆత్మగౌరవం, అవకాశాల కల్పన, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సామాజిక అంతరాలను వ్యక్తిత్వ వికాసం లోని అంతరాలను తగ్గిస్తూ అసమాన తల నుండి సమానత్వం వైపు సాగడమే సామాజిక న్యాయం సామాజిక మార్పు అంటూ తన రచనలను కొనసాగిస్తున్నారు .

ఈ పుస్తకంలో ఒకచోట ఎగిరే పక్షిలా పూసే పువ్వుల నువ్వు ఎగిరే పక్షులా స్వేచ్ఛగా జీవించాలి మగతనంత తానే పూసే పువ్వులా ఎదగాలి చుట్టూ సౌరభం వెదజల్లాలి. వేలునుకున్న చెట్టులా జీవించాలి పండిన చెట్టులా జీవించాలి చెట్టులా పాతా ఆకులు రాలుచుకుంటూ జీవించాలి కొత్త చిగురులు వేసుకుంటూ జీవించాలి. చెట్టులా నిత్య నూతనంగా జీవించాలి పూల తీగల జీవించాలి. నదిలా జీవించాలి నది జలపాతంలా జీవించాలి సముద్రంలో జీవించాలి నీళ్లలా జీవించాలి నీళ్లలోని చావల జీవించాలి అని చాలా అద్భుతంగా చెప్పారు

నీ జీవితం చెట్టులా నీడనివ్వాలి నీ లక్ష్యాలు చెట్టులా పండ్ల నివ్వాలి మార్గదర్శన జీవించాలి. క్రాంతదర్శిగా జీవించాలి. నాయకుడిగా జీవించాలి

నీవు నీ చెలిలా జీవించాలి చెలికాడులా జీవించాలి అన్నలా జీవించాలి తమ్ముడులా జీవించాలి చెల్లెలిలా జీవించాలి అక్కలా జీవించాలి నీవు ఆదర్శవంతమైన కొడుకుల జీవించాలి, మంచి కూతురుగా జీవించాలి, మంచి తండ్రిగా జీవించాలి, మంచి తల్లిగా గృహస్తుగా భర్తగా ఇల్లాలిగా జీవించాలి, నీవు ఆదర్శవంతమైన పౌరుడిగా పౌలు రాలిగా జీవించాలి, ఆదర్శవంతమైన విద్యావంతులుగా జీవించాలి, మీరు ఆదర్శవంతమైన కళాకారులుగా జీవించాలి అని అందరినీ కలుపుతూ ఎలా జీవించాలో చెప్తాడు.

జీవితం ఒక జీవనది

మన జీవితం ఒక ప్రవహించే పాట. జీవితం ఒక జీవనది. ఎన్నో ఉపనదులు కలుస్తాయి తానే ఒక ఉపనదిగా మారిపోతూ ఉంటుంది జీవితాన్ని ఒక ఆటలా జీవించాలి. ఒక పాటల జీవించాలి. భాషల జీవించాలి అన్వేషణాల జీవించాలి లక్ష్యాలుగా జీవించాలి. కర్తవ్యాలుగా జీవించాలి. కంప్యూటర్ల జీవించాలి. బ్యాటరీ రీఛార్జిలా జీవించాలి. మంచి పుస్తకంగా జీవించాలి అవసరమైనప్పుడే తెరిచే గొడుగుల జీవించాలి. సాగిపోయే దారిగా జీవించాలి. దారి చూపే వారుగా జీవించాలి. దారి వేసే వాళుగా జీవించాలి. మైలురాళ్లుగా జీవించాలి అని చాలా విశాలం చేస్తాడు

ఇలా పుస్తకం మొత్తం చాలా చక్కగా వివరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకం దీని ద్వారా ఆలోచన విధానం మారి ప్రగతికి ఉపయోగపడుతుంది.

-మోగుతాల రాజు
7386986182

రుబాయిలు

జ్ఞాపకాలను వింటే మధుర సంగీతం అవుతుంది బాల్యం
జ్ఞాపకాలను చూస్తే రంగుల చిత్రం అవుతుంది బాల్యం
ఎప్పుడు కరిగిపోయిందో తెలియదు కాలం జరిగిపోయే వరకు
జ్ఞాపకాలలో నడిస్తే పూలవనం అవుతుంది బాల్యం

బాల్యంలో ఎన్ని తప్పులు రాసినా తుడుచుకుంటాము పలకపై
బాల్యంలో ఎన్ని ఒప్పులు రాసినా తుడుచుకుంటాము పలకపై
జీవితం పలక కానప్పుడు తప్పొప్పులకు ఏ తుండుగుడ్డ పనిచేస్తుంది
బాల్యంలో రాసిన ప్రగతిగీతం ఎలా తుడుచుకుంటాము పలకపై

సంద్రం అవ్వడానికి నదులు పాయలదశ నుండే సంఘర్షించాలి
వృక్షం అవ్వడానికి మొక్కలు విత్తనదశ నుండే సంఘర్షించాలి
ఏ సంఘర్షణా లేకుండా ఆకాశాన్ని అందుకోలేవు చింతల
మహాత్ములవ్వడానికి బాలలు శైశవదశ నుండే సంఘర్షించాలి

శిలతో ఉలి చేసే ప్రణయమే అద్భుతాన్ని ఆవిష్కరిస్తుంది
ఉలితో సుత్తి చేసే కలహమే అద్భుతాన్ని ఆవిష్కరిస్తుంది
అద్భుతాలు ప్రణయం వల్లనో కలహం వల్లనో కాదు
లోకకళ్యాణం కోరే నైపుణ్యమే అద్భుతాన్ని ఆవిష్కరిస్తుంది

సాయం చేసావన్న గర్వం తలకెక్కరాదు
సాహసం చేసావన్న అహం తలకెక్కరాదు
ఎత్తుపల్లాల జీవిత సత్యం తెలుసుకో
సంపాదించావన్న మిడిసిపాటు తలకెక్కరాదు

ఏ మాయా చేయకుంటే తలుస్తామా దైవాన్ని
ఏ కష్టం రాకుంటే తలుస్తామా దైవాన్ని
కష్టం సుఖం మాయ మర్మం అంతా కాయానికేనోయ్
పాప భీతి లేకుంటే తలుస్తామా దైవాన్ని



- చింతల శ్రీనివాస గుప్త
9440037125

ప్రజల మనిషి "వట్టికోట"

సభలో ప్రసంగిస్తున్న జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు, పక్కన కళా జనార్థనమూర్తి.

సామాజిక చింతనతో జీవితాన్ని సమాజ శ్రేయస్సుకు అంకితం చేసిన ప్రజల మనిసి వట్టికోట ఆళ్వారుస్వామి అని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. త్యాగరాయ గాసభ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గానసభ అధ్యక్షుడు కళాజనార్థనమూర్తి అధ్యక్షతన వట్టికోట ఆళ్వారుస్వామి యాదిలో కార్యక్రమం నిర్వహించారు. జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ కడు పేదరికం నుంచి ఎన్నో బాధలను భరించి, తెలంగాణ సాహితీ కిరణంగా నిలిచిన వట్టికోట ఆళ్వారుస్వామి చరిత్ర నేటి తరాలకు కరదీపిక కావాలన్నారు. జనార్థనమూర్తి మాట్లాడుతూ ఆళ్వారుస్వామి సదా స్మరణీయులని, ప్రభుత్వాలు ఆయన జయంతిని విధిగా జరిపి అభిమానం చాటుకోవాలన్నారు. గుండవరపు గీతాదేవి పాల్గొన్నారు.

సీదా సాదా అభివ్యక్తితో "మాటల చెట్టు"...!

గృహసీమన నిండు జాబిల్లి ఆమె
ఆ నవ్వుల నుండి వెన్నెల సిరులు..
కుటుంబ విలువలకు, బంధాలకు ఆమే ఆధారం!
కానీ...
ఆ నవ్వుల వెనక పెదవి దాటని ప్రశ్నలు
కనబడని వెతల కతలు ఎన్నో ఎన్నెన్నో
వేధింపుల సాధింపుల "జీ" కొట్టి
ఆధిపత్య భావాలకు "ఊ" కొట్టి
సూర్యోదయానికి ముందే
పనితో పరుగులు తీసే ఆమె నవ్వుల వెనక దాగి ఉన్న వెతలకు అద్దం పడుతూ కవయిత్రి గడ్డం సులోచనగారు తమ మలి కవితా సంపుటి **"మాటల చెట్టు"**లో చక్కగా ఆవిష్కరించారు. మట్టి వాసనల పరిమళాలను గుబాళింపజేస్తూ.. చినుకుల సవ్వడిలు.. రైతుల కష్టంలో.. నేతన్నల నేతల్లో.. శ్రమ జీవుల స్వేదంలో పరిమళించేది మట్టి వాసనలే అని తేల్చిచెప్పారు. మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయురాలిగా పనిచేసిన అనుభవమున్న సులోచనగారు తమ లోక పరిశీలనను మేళవించి, జీవితానుభవాలను, సంఘర్షణలను, సంఘటనలను జోడించి **"మాటలచెట్టు"**లోని కవితలకు రూపమిచ్చారు. లోగడ **"నానీ లోచనాలు"** నానీల పుస్తకాన్ని ప్రకటించి సాహితీ లోకానికి కవయిత్రిగా పరిచయమైన ఆమె.. **''మాటలచెట్టు''**లో 45 కవితలకు చోటు కల్పించారు.

కవిత్వం కోసం ఆమె ఎంపిక చేసుకున్న వస్తువుల్లో కొంత మేరకు కొత్తదనముంది. అభివ్యక్తిలో సరళత్వం ఉంది. శిల్పం విషయంలో ఆమె పెద్దగా పట్టించుకోక పోయినప్పటికీ.. కవయిత్రిగా తాము ఎంపిక చేసుకున్న అంశాన్ని విశ్లేషించే ప్రయత్నం చేశారు. ఇందులోని చాలా కవితల్లో కవి

ప్రతులకు:
కె.ఎల్.ఎన్. రెడ్డి
ఇ.నెం.9-6-225, దుర్గా భవానీ నగర్, చంపాపేట్,
హైదరాబాద్-500 059.
సెల్: 9246364927

త్వాంశ కొరవడినప్పటికీ.. వచనానికి పెద్దపీట వేసినప్పటికీ.. ఆయా కవితల్లో ఆమె ప్రకటించిన భావాల్లో కొంతవరకైనా సామాజిక చైతన్య సంబంధ విషయాలున్నాయి. కవిత్వానికి గుప్తత, క్షుప్తత, ఆర్తి, ఆర్తత వంటి అంశాలే ఆభరణాలవుతాయన్న సంగతి కవయిత్రి గుర్తించి ఉంటే మరింత బలమైన కవిత్వానికి జీవం పోసిన వారయ్యేవారు.

'ప్రేమ బంధం' కవితలో అమ్మ యొక్క ఔన్నత్యాన్ని ఆవిష్కరించారు. మధురాతి మధురమైన 'అమ్మ' పిలుపును, బ్రతుకంతా శ్రమిస్తు, బంధాలను ప్రేమిస్తూ.. ప్రేమను పంచే అమ్మను.. కరుణతో పెంచిన కల్పవల్లిగా మమకారం, అనురాగం కురిపించిన కన్నతల్లిగా అమ్మను ఉన్నతంగా చిత్రించారు. "నాన్న-నేను" కవితలో నాన్నతో వున్న బంధాన్ని ఏకరువు పెట్టారు.

"నిజాలు" కవితలో కవయిత్రి సులోచనగారు తమ తాత్త్వికతను ప్రదర్శించారు. ఉన్నదేదీ మనది కాదనీ.. లేనిదేమీ రాదనీ.. ఉత్త చేతులతోనే వస్తాము.. పోయేటప్పుడు ఏదీ తీసుకపోమన్న విషయాన్ని గుర్తు చేశారు.

చిన్నప్పుడు చేద బావితో ఉన్న బంధాన్ని, అనుబంధాన్ని ఓ కవిత ద్వారా కవయిత్రి తెలియజెప్పారు. ఒకనాడు అందరికీ దాహార్తిని తీర్చిన చేదబావి.. ఇప్పుడు ఎండిపోయి దాని రూపమే మారిపోయిందన్న అర్థం ధ్వనించేలా వాపోయారు. అయిన యిప్పుడు లేకుంటేనేం? దాని జ్ఞాపకాలు నా మనసు బావిలో ఇప్పుడూ.. ఎప్పుడూ ఉంటాయని మంచి ముగింపునిచ్చారు.

ఆడపిల్లలపై చూపబడుతున్న వివక్షను ఎండగడుతూ.. "ప్రశ్నిస్తున్నా" కవితను రాశారు. పునాదిలోనే పుటుక్కుమనిపించి, సమాజ నిర్మాణ సౌధాలను కూల్చేస్తూ ఏం సాధిస్తారని ప్రశ్నించారు. మారండి! పక్షపాతం పదిలి మమ్మల్ని ఎదగనివ్వండి.. ఆకాశమే హద్దుగా.. వేగు చుక్కలమై వెలుగుతాము అంటూ నినదించారు.

జీవితం ఎవరికీ వడ్డించిన విస్తరి కాదనీ.. ప్రకృతి అంతా పాఠమేనని గ్రహించాలనీ..జీవమున్న ప్రతిదీ చైతన్యమేనని తేల్చి చెబుతూ **"కత్తులు దూసుకొస్తున్న కొమ్ములు"** కవితను రాశారు. స్థితి ఎలా ఉన్నా.. పరిస్థితులు ఏవైనా.. కోల్పోకు మానసిక స్థైర్యం.. కూడగట్టుకో ధైర్యం అని హితవు పలికారు. సానుభూతి కొరకు చూపులు వృధా చేయవద్దనీ.. సాధించి.. ఛేదించాలనీ.. రాణించా లని.. కోరారు. యోచన మారితే వివేచన అవుతుందని విడమరిచి చెప్పారు. **'జీవనయానం'** కవితలోనూ ఇవే భావాలను పునర్ ప్రకటించారు.

ఆటోవాలాపై ఓ కవితను రాసి.. కవయిత్రి మెప్పించారు. కళ్లలో కరుణ, చేతలో చెలిమి, విలువల చదువుల వొంటబట్టిన సుజ్ఞానిగా ఆటోవాలాను అభివర్ణించారు. మసక బారుతున్న బంధాలు, అనుబంధాలను ప్రస్తావిస్తూ.. **"బంధమేమైంది"** కవితను రూపుదిద్దారు.

మూఢత్వం, మూర్ఖత్వం శాసిస్తుంటే.. ఎవరికి ఎవరం ఏమీ కాకుండా పోయాయి అంటూ వాపోయారు. **కాలమైన

ఇదే కదా.. !

కథ

పగిలిన కల్లద్దాలు సరిచేసుకుంటూ..

తెరలు తెరలుగా వస్తున్న దగ్గును ఆపుకునే ప్రయత్నం చేస్తూ,

చేతిని నోటికి అడ్డుగా పెట్టుకుని.

"ఒరేయ్!రాఘవా!"

గత నెల రోజులుగా రాత్రి పూట విపరీతమైన దగ్గు, నన్ను చంపేస్తుంది!! .

"తట్టుకోలేక పోతున్నాను!" .

నరకయాతన అనుభవిస్తున్నా....

ఓర్చుకోలేక పోతున్నా.. మరో ప్రక్కన మీకు నిద్ర దూరం చేస్తున్నానే భావం, ఎదలో భారమౌతుందిరా."

"కాస్త వీలు చూసుకొని పట్నంలో డాక్టర్ కు చూపించరా ఒకసారి".

అడగలేక అడుగుతున్నా అమ్మ వైపుకు చూడలేకపోయా.

ఎక్కడ నా కన్నుల్లో నీటిచెమ్మ పసిగడుతుందేమో! అని'' తల వంచుకున్నా.

అమ్మది చాలా చిన్న కోరికే...

కానీ! ప్రస్తుతం నేను తీర్చలేని స్థితిలో ఉన్న విషయాన్ని అమ్మకు ఎలా చెప్పగలను.

తనకు తానుగా ఏదీ అడగదు. తప్పనిసరైతే తప్ప.

నా ఆర్థిక పరిస్థితిని అమ్మ అర్థం చేసుకుంటుందని నాకు తెలుసును.

చిరునవ్వులను అధరాలపై నిలుపుకునేందుకు ప్రయత్నిస్తూనే....

"ఇదిగో! ఇప్పుడే ! అనుకుంటున్నమ్మా!."

"అమ్మను పట్నంలో పెద్ద డాక్టర్ ఉండే దవాఖానలో చూపించాలని."

"సమయానికి నువ్వు కూడా అదే విషయాన్ని గుర్తుచేసావు.

వెల్దామ్.. త్వరలోనే...

వీలు చూసుకుని ,రెండు మూడు రోజుల్లోనే వెల్దాం"

మాటలను పేర్చుకుంటూ ,అమ్మకు అబద్ధం చెపుతున్నానని తెలిసినా!..చెప్పకతప్పని పరిస్థితుల్లో నేనున్నానని నాకు మాత్రమే తెలుసు.

నా మాటలు విన్న మరుక్షణమే అమ్మా ముఖంలో. సంతోషం చోటు చేసుకుంది.

అమ్మ కన్నుల్లో కనిపించిన వెలుగు నా పేదరికాన్ని అర్థం చేసుకున్న దేమో.!

క్షణకాలం అలా మెరిసి కనుమరుగైపోయింది.

కనురెప్పలను తడిపేసిన ఎద వేదన

అమ్మకు కనిపించనీయక, కంటి నీరు తుడ్చుకుంటూ, ముందుకూ సాగిపోతున్నా.

ఈ రోజు కుటుంబం పస్తులు ఉండే పరిస్థితిని తరిమి వేయాలని.

ఏదో ఒక పని చేసి సరుకుల్తో ఇంటికి తిరిగి రావాలని.

వినపడి వినపడకుండా అమ్మ మాటలు దగ్గుతో కలసిపోతూ నన్ను వెంటాడుతున్నాయ్.

"పిచ్చి సన్నాసి, అమ్మకు అబద్ధం చెప్పలేక ఎంతగా తల్లడిల్లుతున్నాడో?.", అడగకుండా ఉండాల్సింది. అనేసి కన్నులు చిరుగుల చీరతో వొత్తుకుంటుంది..

ఇదేనేమో, అమ్మ ప్రేమంటే..

నా మనసును ప్రతి క్షణం చదివేస్తుంది.

ఇంతగా! అర్థం చేసుకున్న కన్నతల్లికి

సరైన వైద్యం చేయించాలని మనసు తపిస్తున్నా, ఆర్థికంగా ఎదగని నా నిస్సహాయతను తల్చుకుంటూ , మరోసారి కన్నులు తూడ్చుకున్నా.

××××

గత రెండు సంవత్సరాలుగా

పంటలు సరిగా పండక,అప్పుపుట్టే పరిస్థితి కనుమరుగై పోయిందనే విషయం,పది గడపలు ఎక్కి దిగుతుంటే నాకు అర్థమౌతుంది.

"ఏమండీ! బయటకు వెళుతున్నారేమో?,

పెద్దవాడి కాళ్ళకు చెప్పులు లేవు, మీకు చెప్పుకోలేక, ఉన్నవాటితో సర్దుకుపోవడం కుదరక, చాలా ఇబ్బంది పడుతున్నట్లున్నాడు.

కాస్త ఆలోచించండి" .

గడప దాటి బయటకు రాలేక, చిరుగుల రవికను పవిట చెంగు మాటున దాచేస్తున్న ఇల్లాలిని చూస్తూఉంటే,

"కార్యేషు దాసి, కరణేషు మంత్రి భోజ్యేషు మాత, అనే పదాలు గుర్తు

"పిచ్చి సన్నాసి, అమ్మకు అబద్ధం చెప్పలేక ఎంతగా తల్లడిల్లుతున్నాడో?" అడగకుండా ఉండాల్సింది. అనేసి కన్నులు చిరుగుల చీరతో వొత్తుకుంటుంది..

చేసుకుంటూ ఉంది నామనసు. అపురూపమైన దమ్మ ఆడజన్మ..ఆ జన్మకు పరిపూర్ణత నీవే నమ్మా" అనుకోకూండా ఉండలేకపోయాను ..

అమ్మకు దగ్గు మందు,పెద్దవాడికి చెప్పులు తీసుకు రావాలని అనుకుంటూ....

గడప దాటిన తరువాతే తెలిసింది. నా కాళ్ళకు కూడా చెప్పులు లేవని.

సర్ర్ మంటూ కాళ్ళు కాలుతుంటే..

×××

అమ్మకు దగ్గు కాస్త తగ్గింది.

నేను తెచ్చిన మందులవలన కాదు. తనకు తెలిసిన నాటు వైద్యం వలన.

తరతరాలుగా కాపాడుకునే నాటు వైద్యంను అమ్మ నమ్ముకుంది.

తృప్తిగా ఊపిరి పీల్చుకున్నా.

మా ఇంటి చుట్టూ ఉన్న ఇల్లలో కరెంటు సౌకర్యం లేని ఇల్లు మాది మాత్రమే.

అందుకే సాయంత్రం గ్రామ పంచాయతీ ఆఫీసు దగ్గర చదువుకు నేందుకు వెళ్తుంటాడు మా పెద్దాడు.

××××

నా ఊహలను తల్లక్రిందులు చేసిన పెద్దాడ్ని చూస్తూ...

"చిన్నా!"

"అదేంట్రా! నీకూ కొత్త చెప్పులు తెచ్చాను కదా!"

"పాతవే వేసుకున్నావ్"

ఆశ్చర్యంగా అడిగాను . దగ్గరకు రమ్మని సైగ చేసి పక్కనే కూర్చోబెటుకుని..

"కొత్త చెప్పులు కదా!నాన్నా"

"కాళ్ళు కొరికేస్తున్నాయ్."

అవి మీకు ఐతే సరీగ్గా సరిపోతాయని మీకోసం తెచ్చాను.. ఇవి మీరూ వాడుకోండి. తరువాత నాకు తీసుకురావచ్చు". అంటూ

ఆప్యాయంగా

నా కాళ్ళకు కొత్త చెప్పులు తొడుగుతున్న నాబిడ్డలో మా నాన్నను చూస్తున్నా!.

నా మనసు నొప్పించకుండా నన్ను అర్థం చేసుకునే పరిపక్వత నా బిడ్డలో చూస్తున్నా.

ఇలా అర్థం చేసుకునే కుటుంబ సభ్యులకు సహకారం ఉంటే జీవితంలో ఎంత కష్టం వచ్చినా ? అది క్షణకాలమే కదా! అనిపిస్తుంటే కన్నులు ఆనందాశ్రువులు చిలకరిస్తున్నాయ్.

నా బిడ్డను దీవిస్తున్నట్లు తన తలపై వాలుతూ..

మా ఇరువురిని అలాగే చూస్తుండి పోయింది అమ్మ.

కన్నుల్లో కోటి వెలుగులు నిలుపుకుంటూ..

-రాము కోలా
9849001201

అశ్రునయనాల దుఃఖాగ్ని హారతిస్తు

బాధలో బంధువై భాగ్యాన ధైర్యమై
ఆనందకెరటంబు ఆత్మబంధు!
మనసున్నమనిషిగా మమతానుబంధాల
ఆలింగనవు వన్నె ఆకళింపు!
భూమండలమునకు స్వామి గా తిరిగియ
జాడల్ని పసిగట్టి జాగృతముగ!
గ్రామనామాలతో గరిమ గుట్టును విప్పి
పరిశోధనా ప్రజ్ఞ చరితరాసి!

పిట్టముపల్లెలో పుట్టిపెరిగిన పేద
దైన్యాన్ని దిగమింగి ధైర్యముగను!
అక్షర సూరిలా యవనికి ప్రభలను
వెలివాడలో పంచి వెలిగినాడు!
కొక్కొరకోయనెడి కూతకు మేల్కొని
పొత్తాల్ని సర్దేశి భుజమునేసి!
పొడిచేడి పొద్దుకు నడిచేటి కర్తవ్య
సభలు సమ్మేళనం సంస్కరణము!

లోచనం పదునెంచి లోగుట్టు వెలితీసి
అత్మీయ శోధనం ఆదరణము!
కడుపులో తలపెట్టి కడుప్రేమ చేకల్పె
ఆత్మగల్ల మనిషి అనఘుడతడు!
నిత్య ప్రార్థనకిల సత్యసంగీతమై
బడిగంట ధ్వనులకు బాధ్యుడతడు!
సమరసతాదీప్తి సౌజన్య శీలుడై
విద్య సుసంపన్న విమలయశుడు!

పిల్లలా కోడిలా వల్లమాలినప్రేమ
పోగేసి కథలతో స్ఫూర్తి పంచి!
పాత్యాల గుణపాట ప్రగతి కోటగ మార్చె
చిరునవ్వు సుధలొల్కి చెలిమిపంచి!
చెవులను ఊరిస్తు చెకుమకి రాయోలె
కమ్మని కథలతో గతులమార్చి!
నల్లని బల్లపై నాగమల్లియలల్లి
విరియబూయించిన విబుధనీతి !

గ్రామజాతర్లోన గజ్జె కట్టియు రాగ
మునివేళ్ళ కంజర ముదముపంచి!
ఊరంతనొకటిగా పూనకం తెప్పించె
ఋషయనినాదాలకు జయుడవీవు!
నాగేటి సాళ్లకు నాగరికమునద్ది
ఎగుడు దిగుడులెన్నొ యెత్తిరాసి!
నేటివాస్తవ శిల్పి మేటైన సభ్యోక్తి
అక్షరా సేధ్యమే యనఘు రక్తి!

కడుపులో బడబాగ్ని వడుపుగ దాచేసి
రాచపుండుకు కూడ రాజిపడక!
బడినుంచి బదిలీల బాధ్యత గుర్తెర్గి
భవితంత మురిపాల భవ్యమవగ!
ఇగురంగ యిహమిడ్చి వీడ్కోలు మాకిచ్చి
పరలోక మెల్తివా పండితుడిగ!
దేవేంద్ర కొలువులో దివిజులు పిలిచెనా

కరతాళ ధ్వని మ్రోత ఘల్లు మనగ!
స్నేహ పరివార హితులంత చెలిమి తలచి
వగచి వలపొస్తు గుండెల్లొ బరువు పెరుగ
అశ్రునయనాల దుఃఖాగ్ని హారతిస్తు
చివరి చూపంటు చిత్తము చిద్రమవగ!

-డా.పాండాల మహేశ్వర్
9912180054

పుస్తక సమీక్షలు

రైతు జీవితం తెలుసుకోవడం మన బాధ్యత



నేటి తరం తెలుసుకోవాల్సిన అంత్యంత అవశ్యమైన "తెలంగాణ రైతు గ్రామీణ జీవితం"రైతు పని ముట్లు.. వ్యవహారములు-పరిశీలన అనే అంశం కవి,రచయిత,యోగ మాస్టర్ కాసర్ల రాంచంద్రం గారు వ్యాసారూపం లో చిత్రాలు మరియు పాటల రూపం లో అద్భుతంగా రాసారు. కాన్వెంట్ చదువు,ఇంగ్లీష్ మాధ్యమం ప్రభావం తో చాలా పదాలు నేటి తరానికి తెలువవు.వృత్తుల వారిగా వారు తయారు చేసే విధానం సవివరంగా తెలియ చేశారు.చాలా మందికి ఈ విషయాలు తెలువవు.పండితులు అయి న ,పామరుడు అయిన శాస్త్ర వేత్త అయిన మూడు బుక్కలు ఐదు వేళ్ళ ద్వారా నోట్లోకి పోతేనే జీవనం,మాటల్లో కాదు రైతు రాజు చేతల్లో కావాలి అని చూపారు.వారి వ్యధాలపై రాసిన పద్యాలు కంట తడి పెట్టిస్తాయి తెలంగాణ గ్రామీణ బాషాను సమ్మెట, ఎవుసం,శీల, పెళ్లి ఏరువు, జోళ్ళు, గీలక, బొక్కేన, రాటు, పాలే, నాగలి కొళ, నోగల్లు మొదలగు పదాలు పరిచయం చేసి తాత ల కాలం నాటి తీసుకెళ్లా రు. లక్షధికారి అయిన మెరుగు బంగారం మింగపొడు అనే నానుడి సత్యం.వ్యవసాయం చేసే వాణ్ణి చిన్న చూపు చూసే విధానం నశించాలి అని తన కాలం తో అక్షికరించిన తీరు అమోఘం.ఈ పుస్తకం చదివితే రైతు ను గౌరవించినట్లే.

ప్రతులకు: కాసర్ల.రాంచంద్రం పాత సాయిబాబా గుడి దగ్గర జన్మభూమి రోడ్, కామారెడ్డి సెల్.9491750323

-వి.శేషారావు
9440408080

తమ్ముళ్ళూ!

తెలివైన వాళ్ళమని తలచేవాళ్ళు
బలమైన వాళ్ళమని నమ్మేవాళ్ళు
అన్నీ తెలుసుననీ విర్రవీగే వాళ్ళు
కోరలు చాచి బుసలుకొట్టే నాగజెబుళ్ళు!

గొప్పలు చెప్పుకుంటూ బ్రతికేసే ఆవారాగాళ్ళు
బోర విరుచుకుని అహంచాటే తలబిరుసుగాళ్ళు
అనురాగపు ఊట నెరుగని బండబారిన గుండెగాళ్ళు!
ఎదురుదాడి చేసి నిస్కారణంగా గాయపరిచే ఈతముళ్ళు!

ప్రొఫెషనల్ కాలేజీల్లో బయటపడతారు గానీ..
మన చుట్టూ.. ఇంటా.. బయటా..
అయిన వాళ్ళుగా.. ఆత్మీయులుగా చెలామణయ్యేరాగింగ్ గాళ్ళు
సమాజం నిండా పరుచుకున్న పల్లేరు ముళ్ళు!
డాంబికం చూపుతూ లోపాల్దెత్తి చూపే ఇనుప ముక్కల కాకిగాళ్ళు
వంకరనవ్వులతో తొష్టి కూతలు కూసే వెకిలిగాళ్ళు
తరిమి తరిమి తరళతను ఘామంతర్ చేసే మాయగాళ్ళు
గుచ్చి..గుచ్చి.. మనసుల్ని.. ఛిద్రం చేసే తుమ్మముళ్ళు!

ఈ ముళ్ళను ఎప్పటికప్పుడు బూది చెయ్యకుంటే
విషం కక్కుతూ.. బ్రతుకుల్నిండా విషాదం నింపుతారీ బూచిగాళ్ళు
ఏరి పారేసి సమాజాన్ని శుభ్రపరచకుంటే.. నిండా వ్యాపించి
సున్నితత్వానికి పాతరేసే.. రాకాసి ముళ్ళు!
వీళ్ళతో మసలాలి మరింత అప్రమత్తంగా.. తమ్ముళ్ళూ!

- ఎస్. కాశింబి
సెల్: 9052216044

తల్లితండ్రులు

అమ్మకు మాత్రమే?
అమ్మతనం అంటేమిటో తెలుసు
పునర్జన్మతో బిడ్డల్ని ప్రసవించి
శిశువును చూసి నొప్పులు మరిచి
మల మూత్రాల్ని చేతులతో తీసేసి.
వాంతులకు తన కొంగును అడ్డుపెట్టి
వేల కళ్లతో ఆలన పాలన రక్షణనిచ్చి
ఆకలి తీర్చడానికి రక్తాన్ని పాలుగా మార్చి
తొలి పలుకులు నేర్పిన ఆది గురువై
అలసిన వేళ శీతల ఒడిని పరిచి
బిడ్డ కోసం తన నిద్రను త్యాగం చేసి
నవ్వినపుడు నవ్వి, ఏడ్చినపుడు ఏడ్చి
అడుగులు తడబడినపుడు ఊతకర్రై
దెబ్బ తగిలితే తన గుండె పిండేసుకుని
తన తిండిని మరిచి బిడ్డ కడుపు చూసి
చందమామతో మాట్లాడుతూ ముద్ద తినిపించి
ఎండ తగులుతుందని కొంగు గొడుగు పట్టి
జ్వరం వస్తే తాను జగజగ వణికి పోయి
వంటింట్లోంచి లోకాన్ని పరిచయం చేస్తూ
తన అందాన్ని బిడ్డల్లో చూసుకుంటూ మురిసి
స్కూల్‌కెలితే దీవిస్తూన్న దేవతగా ఎదురొచ్చి
దిష్టి తగిలిందని ఉప్పు మిరపకాయల్ని తిప్పి
రుచికి వంటలో ప్రేమామృతాన్ని కలిపి
అనుక్షణం కంటికి రెప్పలా సంరక్షిస్తూ?
ఆలి రాగానే
అమ్మ అయిష్టంగా దూరం జరిగి
బిడ్డ కోసం నాన్నను నిర్లక్ష్యం చేస్తుంది అమ్మ !
నాన్న పాత్రలో జీవిస్తేనే తెలుస్తుంది
బాపు మోసిన కుటుంబ కావడి భారం
నడత నేర్పే జ్ఞానిగా నాన్న మారి
అవసరాలకు రక్తాన్ని పెట్టుబడి పెట్టి
కన్నీళ్లను సహితం చెమటగా మార్చి
బిడ్డ భవితకు అప్పుల ఊబీలోకి దిగి
ఎదిగిన కొడుక్కి అజ్ఞానిలా కనిపించి
కూతురు పెళ్లికి సర్వస్వం అడ్డు పెట్టి
బాధల్ని దాచుటలో ఉత్తమ నటుడై
బాధ్యతల కావడి మోసి నడుం వంగి
పిల్లల మార్గం సాఫీగా ఉండడానికి
తన చర్మం ముడతలు తెచ్చుకొని
అలగడమసలే తెలియని లోకజ్ఞాని
బిడ్డ ఓటమికి ముద్దాయిలా నిలబడి
పిల్లల విజయంలో తాను అపరిచితుడై
తనోళ్ల గెలుపుకు తానే సదా ఓడిపోతూ
అస్థి పంజరానికి తోలు తొడిగినట్లు
రెక్కలొచ్చి గూడొదిలి పోయే బిడ్డల్ని చూస్తూ
ఆఖరి శ్వాస వరకు బిడ్డల క్షేమం కోరి
బిడ్డల క్షేమాన్ని లెక్కలేస్తారు అమ్మనాన్నలు
అన్నీ తెలిసిన అజ్ఞాన వృద్ధ దంపతులు
ఆకలిగా లేదని అమ్మ, బాధల్లేవని నాన్న
అబద్ధపు ఊతపదం అమ్మానాన్నలది !

-మధుపాళీ 9949700037

సీతాకోకచిలుక

కథ

అమ్మా!
నా షూ ఎక్కడ?
నా బ్యాగ్ ఎక్కడా?
ఏమి టిఫిన్ చేసావు?
ఎందుకింత ఆలస్యం?

స్కూల్ బస్సు వచ్చేస్తుంది. త్వరగా త్వరగా కానివ్వు అమ్మా. అరుస్తుంది నా పెద్దోడు పదవ సంవత్సరంలోకి అడుగుపెట్టి రెండు రోజులైంది. అయితేనేమి నన్ను పరుగెట్టిస్తున్నాడు.

ఇంతలో మా వారు బేబీ నా బ్రష్ కనపడట్లేదు, పేస్ట్ లేదు ఎక్కడా? అని...నిన్న రాతిరి అమ్ము ఆ రెండింటితో ఆడుకుని ఎక్కడో పడేసింది. వెతికి తీసుకొచ్చి ఇచ్చాను. ఒక ఐదు నిమిషాల్లో పదిసార్లు పిలిచుంటారు తండ్రి, కొడుకులు. టవల్ అని మా ఆయన, టిఫిన్ అని నా కొడుకు. ఇంతలో మావయ్య అత్తమ్మలకి కాఫీ పెట్టి ఇచ్చాను.

అమ్మా అంటూ నా కూతురు నిద్ర లేచింది, తనకి రెండు సంవత్సరాలు. ఒక పక్క తనని ఎత్తుకుని ఎలాగో ఒకలాగా తంటాలు పడి అందరికీ టిఫిన్ చేసి పెట్టేసాను.

హమ్మయ్య అంటూ కూర్చునేలోపు... మా ఆయన ఏమేవ్ నా కొత్త షూస్ ఎక్కడా అంటూ... ఇంకో వైపు నా కొడుకు అమ్మా లంచ్ బాక్స్ ఎక్కడా అంటూ ఒకటే అరుపులు. ఒక్కసారిగా గట్టిగా అరిచేయాలని అనిపించింది. నాకేమైనా నాలుగు చేతులు, నాలుగు కాళ్ళు, మెదడ్లు ఉన్నాయా? మీ పని మీరు చేసుకోలేరా అని...

నన్ను నేను సముదాయించుకుని... అన్నీ చేతికందించి మా వారిని ఆఫీస్ కి, నా కొడుకుని స్కూల్ బస్సు ఎక్కించి పంపేసాను. అప్పటికి నా వెన్నులో నొప్పి మొదలైంది. నా కూతురు పుట్టినప్పుడు సిజేరియన్ అయ్యింది. అప్పటికి చాలా తక్కువ బ్లడ్ ఉండేది. డాక్టర్ బాగా బెడ్ రెస్ట్ తీసుకోమని చెప్పారు. ముందు ముందు ఎక్కువ బరువులు ఎత్తకూడదు, ఎక్కువ శరీరానికి ఒత్తిడిని ఇవ్వొద్దు అని చెప్పింది.

అలా అని అన్నీ మానేసుకుని కూర్చుంటే ఇంట్లో ఎక్కడిపని అక్కడ ఉండిపోతుంది. దీనితో పాటే ఈ మాయదారి తల నొప్పి ఒక్కటి ప్రాణం తీసేస్తుంది. కాసేపు కునుకుతీద్దా మనుకుంటే అమ్ము కి తినిపించాలి. అత్త మామయ్యలకి మధ్యాహ్న సమయానికి భోజనం సిద్ధం చెయ్యాలి, అసలే వాళ్ళు షుగర్ పేషెంట్స్. టైం కి భోజనం పెట్టాలి. పైగా అత్తయ్యకి ఉప్పులేని వంటలు చెయ్యాలి.

ఇలా అన్నీ ఆలోచిస్తూ... శక్తిని అంతా కూడగట్టుకుని పాపకి తినిపించి నేను కొంచెం కడుపులో వేసుకున్నాను.

తలనొప్పి ఎక్కువయ్యేసరికి ఏమీ చెయ్యలేక స్పృహ కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఇంకో పక్క పన్ను నొప్పితో నిల్చోలేక, కూర్చోలేక నానా అవస్థలు పడుతుంటే...

అమ్ము ఒక్కసారిగా అమ్మా అని పిలిచింది. ఆ పిలుపుకో లేక తలనొప్పికో కన్నీళ్లు తన్నుకొచ్చాయి.

ఇంతలో అత్తమ్మ వచ్చి పాపను నేను చూసుకుంటాను నువ్వు కాసేపు పడుకోమ్మ అని చెప్పేసరికి, అత్తమ్మ నిజంగానే దేవతలా కనిపించింది. నా పరిస్థితిని తెల్లవారినుంచి చూస్తూనే ఉంది, అర్థం చేసుకుంది.

కాస్త కునుకు తీసానో లేదోగాని పాప వచ్చి ఆడుకుంటూ లేపేసింది. పాపని చేతుల్లో తీసుకుని వంట గదిలోకి వెళ్లాను. అత్తమ్మ వంట చేస్తూ, ఏంటి లక్ష్మి అప్పుడే లేచేసావు, ఒంట్లో ఇప్పుడెలా ఉంది అని అడిగేసరికి బాగుంది అత్తమ్మ అంటూ వంట చెయ్యడంలో తలో ఓచెయ్యి వేసేసాము.

వంట చేసేసాము. అందరమూ తిన్నాక కాసేపటికి పాప నిదురుపోయింది. నేను అలా వరండాలో కూర్చున్నా.ఆ సమయంలో గతం తాలూకు కల ఒక్కటి మెరుపులా మెరిసింది.

నేను చదువుకునే రోజుల్లో బాగా హ్యాండ్ క్రాఫ్ట్ చేసేదాన్ని, వాటిని చూసి అప్పుడు అందరూ మెచ్చుకునేవారు.

కాకపోతే పెళ్లి అయ్యాక ఇటు సమయం దొరకక హ్యాండ్ క్రాఫ్ట్

నాకేమైనా నాలుగు చేతులు, నాలుగు కాళ్ళు, మెదడ్లు ఉన్నాయా? మీ పని మీరు చేసుకోలేరా అని...

చెయ్యలేకపోయాను.

పైగా నా భర్త ఏమంటాడో అని వాటిని చెయ్యలేదు. ఆయన ఇష్టానికి విరుద్ధంగా ఎప్పుడూ ప్రవర్తించలేదు. కానీ ఈరోజు ఎందుకో ఆ కల నాలో ఆశగా మళ్ళీ చిగురించింది.

అనుకున్నదే తడవుగా నా స్నేహితురాళ్లకి హ్యాండ్ క్రాఫ్ట్ చేసి పంపాను. మొదట అవి నచ్చుతాయో లేదో తెలియాలిగా. అలా నేను బాగా హ్యాండ్ క్రాఫ్ట్ చేస్తున్నానా లేదా అని చూసుకున్నా.

ఒక వారం తర్వాత తన దగ్గరి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. రోజూ ఇంటి పనిలో పడి మర్చిపోయాను ఆ సంగతే. అమెరికా నుంచి వాళ్ళ బంధువులు వచ్చారట, హ్యాండ్ క్రాఫ్ట్ చాలా బాగా నచ్చాయన్న శుభ వార్త చెప్పింది. చాలా సంతోషం వేసింది. ఎందుకంటే మనము ఏదైనా కొత్తగా చేసినప్పుడు దానిని గుర్తించి బాగుంది అని మెచ్చుకోడం మన విజయానికి తెలిమెట్టు అంతేనా ఆ గుర్తింపు మనల్ని మరింత ముందుకెళ్లేలా చేస్తుంది జీవితంలో.

అది విన్నాక నేను హ్యాండ్ క్రాఫ్ట్ చెయ్యాలి వ్యాపారం మొదలెట్టాలి అని నిశ్చయించుకున్నా.

ఇంట్లో చెప్పాలి అంటే భయం భయం. ఒప్పుకుంటారో లేదో అని.

ఈలోగా అమెజాన్ ఆన్లైన్ లో హ్యాండ్ క్రాఫ్ట్ అమ్మొచ్చు అని నా స్నేహితురాలి నుంచి తెలుసుకుని. మనసుంటే మార్గముంటది అని చిన్నగా అమెజాన్ లో అమ్మకానికి హ్యాండ్ క్రాఫ్ట్ ని పెట్టేసాను.

ఇంట్లో వాళ్ళకి తెలీదు. సరే అని ఒకసారి ఇలా బిజినెస్ చెయ్యాలనుంది అనగానే మా ఆయన ఒంటికాలుపై లేచారు నా మీద.

ఇంట్లో అత్తయ్య మావయ్య వాళ్ళు కూడా ఆడపిల్లవి నువ్వు ఎలా చేస్తావు అని వంద ప్రశ్నలు వేశారు.

పిల్లలున్నారు వాళ్ళని ఎవ్వరు చూసుకుంటారు?

మేము వయసుయ్యిపోయి ఉన్నాము మమ్మల్ని చూసుకోవాలి కదా?

పల్లెటూరు నుంచి వచ్చావు,

అసలు నీకేమి తెలుసు?

ఎలా బిజినెస్ చేస్తావు?

పెట్టుబడి ఎక్కడనుంచి తెస్తావు?

అవన్నీ యక్ష ప్రశ్నలు లాగ నా మెదడులో రాత్రంతా ఊయలలూగాయి. కొద్దిగా నిరుత్సాహపడుతూ లోలోపల ఎలాగైనా వీళ్లని ఒప్పించి నా కాళ్ళమీద నేను నిలబడాలి అని నిర్ణయించుకున్నా.

ఆరోజు అలా నా ఆలోచనకి అడ్డుకట్ట వేసేసారు కానీ నేను వెయ్యలేదు. సమయమున్నప్పుడు ఆన్లైన్ బిజినెస్ గురుంచి వీడియోస్ చూస్తూ కొంచెం నోట్స్ రాసుకున్నాను. అసలు ఎలా మొదలుపెట్టాలి అని ఒక క్లారిటీ తెచ్చుకున్నాను. అమెజాన్ లో అప్పటికే నా ఫ్రెండ్ ఒక బిజినెస్ అకౌంట్ చేసి ఇచ్చింది అందులో ఏదో ఎప్పుడో ఒక ఆర్డర్ వచ్చేది. వచ్చినప్పుడు ఆ ఆర్డర్ చేసే నా ఫ్రెండ్ కి పంపేదాన్ని. ఇలా ఒక ఆరు నెలలు గడిచిపోయాయి.

ఇంట్లో అందరూ ఆ బిజినెస్ గురించి మర్చిపోయారు. నేను మాత్రము అవి రెడీ చేసి పంపేదాన్ని. అలా ఒక్కరోజు మా కుటుంబం తో కలిసి బెంగుళూరుకి పెళ్ళికి వెళ్ళాల్సి వచ్చింది.

అందరూ కలిసి పెళ్లివారితో వెళ్ళాలి అనుకుంటూ ఉంటే, పాప ఎప్పుడూ నన్ను వదిలి వెళ్ళేది కాదు కానీ ఆరోజు మా ఆయన అత్తయ్య మావయ్య పిల్లాడు అందరూ కూడా ఒక కారులో ఎక్కేసారు. మగ పెళ్లి వారు మాత్రం నన్ను లాక్కెళ్లి వాళ్ళ కారులో కూర్చోబెట్టుకున్నారు ఎంత చెప్పినా వినిపించుకోకుండా.

సరే అని నేను కారులో కూర్చున్నా, వెనకే వస్తున్నారు మా ఫ్యామిలీ అని. అలా కార్లో వెళ్తున్న సమయంలో మాట్లాడుతూ మాట్లా డుతూ అందరూ నిద్రపోయాము. నా స్నేహితురాలు

ఆరోజు అలా నా ఆలోచనకి అడ్డుకట్ట వేసేసారు కానీ నేను వెయ్యలేదు. సమయమున్నప్పుడు ఆన్లైన్ బిజినెస్ గురించి వీడియోస్ చూస్తూ కొంచెం నోట్స్ రాసుకున్నాను.

అప్పటికే చాలా సార్లు కాల్ చేసింది. మొబైల్ సైలెంట్ లో ఉండిపోయింది. మా ఆయన కూడా చాలా సార్లు కాల్ చేశారు చూసుకోలేదు.

ఏదో అలికిడికి నిద్రలేచాము, డ్రైవర్ అన్నాడు బెంగుళూరు కి వచ్చేసాము అని. సరే అని నా లగేజ్ మొత్తం దింపుకున్నా. రూమ్ కెళ్ళి మొబైల్ చూసుకున్నా. చాలా మిస్డ్ కాల్స్ ఉండేసరికి భయం వేసి మా ఆయనకి మొదట కాల్ చేశా. బాగా అరిచారు, వస్తున్న కార్ బ్రేక్ డౌన్ అయ్యిందని. తర్వాత వేరే కార్ మాట్లాడుకుని వస్తున్నాం అని చెప్పేసరికి ఒంట్లో పణుకు కొంచెం తగ్గింది. సరే నువ్వు జాగ్రత్తగా చేరావా అని అడిగారు అవును అని చెప్పాను.

సరే జాగ్రత్త అని కాల్ కట్ చేశారు. ఇంతలో ఆడపెళ్లి వారు సంగీత్ అని చెప్పి అందరిని పిలుస్తున్నారు. సరే అని నేను తయారయ్యి నా స్నేహితురాలికి కాల్ చేశా...

స్నేహితురాలి తో మాట్లాడాక

ఆకాశంలోని తారలన్ని
నా మోము పై వాలాయి
ప్రకృతి అందాలన్నీ నా కళ్ళ ముందు
ప్రత్యక్షమయ్యాయి
ఎన్నడూ లేని ఆనందాలు నన్ను చుట్టేసుకున్నాయి
ప్రపంచం మొత్తం కొత్తగా కనిపించింది

నేను అప్పుడే గొంగళి పురుగు నుండి సీతాకొక చిలుకలా మారాను అనిపించింది.

అంత సంతోషంలో ఉన్న నాకు ఆడపెళ్ళి వారు మరో కానుక ఇచ్చారు. నా హ్యాండ్ క్రాఫ్ట్ వాళ్ళ ఇంట్లో పెట్టుకుని ఉన్నారు. మాటల్లో ఆ హ్యాండ్ క్రాఫ్ట్ వేసింది నేనే అనేసరికి అక్కడ నన్ను సెలబ్రిటీని చేసేసారు. ఇంతలో మా ఆయన పిల్లలు అందరు వచ్చేసారు. దాంతో మా వాళ్లకి ఘన స్వాగతం లభించింది.

ఆ హ్యాండ్ క్రాఫ్ట్ ని అందరూ పొగుడుతుంటే మా ఆయన మా మావయ్య అత్తమ్మ పిల్లలు అందరూ చూసి చాలా బాగున్నాయి అన్నారు. వాళ్ళకి అప్పుడు చెప్పారు మీ ఆవిడే తయారుచేసింది అని.దాంతో వాళ్లం దరికీ నోట మాటరాలేదు. వాళ్ళు అర్థం చేసుకున్నారు.

ఇంతకీ నా స్నేహితురాలు ఎందుకు కాల్ చేసిందో చెప్పలేదు కదూ... ఒక ముప్పై లక్షల ఆర్డర్ వచ్చిందట నా హ్యాండ్ క్రాఫ్ట్ కి.

దాంతో ఒక మార్కెటింగ్ ఏజెంట్ ని నియమించుకున్నాను. నిరుపేదలైన ఒక ఐదుగురు ఆడవారికి ఉద్యోగం ఇచ్చాను.

ఇక అటు నా ఫ్యామిలీని చూసుకుంటూ ఇటు నా కలని సాకారం చేసుకున్నాను.

ప్రతి రోజూ, ప్రతీ ఉదయం మనము చూసే సీతాకోకచిలుకలు అందంగా కనువిందు చేస్తుంటాయి. గొంగళి కష్టం మాత్రం మనము చూడము కేవలం సీతాకోకచిలుక అందాన్ని తప్ప. ప్రతీ స్త్రీ మూర్తి ఒక సీతాకోకచిలుకే. ఇప్పుడు ఈ కథలో తనని తాను సీతాకోక చిలుకలా మార్చుకుంది.ఇది మీకూ సాధ్యమే.

అందంలోనూ, కష్టంలోనూ, ప్రేమ పంచడంలోనూ వారికి వారే సాటి.

-నవజీవన్ రెడ్డి
9742377332

ముక్కుపుల్ల

చిన్నప్పటి యాదిని
మనసు సందుగుల
మురిపెంగ దాస్కున్న.
నాకు తొమ్మిదేండ్లప్పుడు
సుక్రారం అంగళ్ళకు తొల్కపోయి
నా ముక్కు కుట్టిచ్చింది మాయమ్మ.
ఎందుకమ్మ ఇప్పుడిది అని నేనంటంటే
ఆడ్వెల్లకు ఏ శుభమైన ఇది ఉండాలి బిడ్డ
ఇది పెట్కుంటే శానిగ కన్సిస్తవ్ అని సెప్పింది
ఆ వొయసుల అమ్మ
మాట్లు నాకు మన్సుకు వట్టలే .
గిప్పుడిప్పుడే సమజయితుంది
తామరాకు మొకాల్ల అది ముత్యమైతదని
వనంలోని తంగెడు పువ్వై తదని.
గిప్పుడిప్పుడే సమజయితుంది
ముక్కుపుల్ల పిడిలసంది
వొస్తున్నమన ఆరోగ్య సూత్రమని
ముక్కుపుల్లసుంటి మనుసులుంటే
దేశం "పచ్చ తోరణమైతదని"
గిప్పుడిప్పుడే సమజయితుంది
మన సంస్కృతి సంప్రదాయాల తల్లులకు
ముక్కుపుల్ల పట్టం గడ్తదని
దేశంను ఎవరెస్టున నిలవెడ్తదని
గిప్పుడిప్పుడే సమజయితుంది
బతుకు గండద

సమతావాది సత్యసాయి

ప్రేమ, శాంతి, సమానత్వమే మతంగా బోధించిన మహనీయుడు సత్యసాయిబాబావారు. మహా విష్ణువు యుగ యుగాల్లో ధర్మాన్ని రక్షించేందుకు పలు అవతారాలు ఎత్తాడు. ఇక కలి యుగంలో ఎందరో అవధూతలు, మహాను భావులు జన్మించి, ధర్మ సంస్థాపన గావించారు. అలాంటి మహాత్ముడే భగవాన్ సత్యసాయి బాబావారు. స్వామి అసలు నాయధేయం సత్య నారాయణ. బాబావారు శివశక్తి స్వరూపులు. అనంతపురం జిల్లాలోని పుటపర్తి గ్రామంలో పుణ్యదంపతులు ఈశ్వరమ్మ, పెద వెంకమరాజు అనే పుణ్యదంపతులకు అష్టమ గర్భంలో, అక్షయ నామ సంవత్సరం, కార్మికమాసం, చవితి, సోమవారం, ఆరుద్ర నక్షత్రంలో జన్మించారు. అక్షయనామం అనగానే తరగని పూర్ణతత్వాన్ని సూచిస్తుంది. అక్షయ తత్వంలో జన్మించిన సాయి దివ్యాత్మ తత్వం అఖండం. ఆపైన కార్తీకమాసం, సోమవారం, ఆరుద్రా నక్షత్రాలు శివపరంగా చెప్పుకుంటాం. జన్మించిన ప్రదేశం పుట్టలు పాములకు నిలయమైనది. శివుని ఆభరణాలు పాములు కదా! నాగదేవతల్లో ఒకని పేరు అనంతుడు. స్వామి అనంతపూరు జిల్లాలో జన్మించారు కదా! ఇలా మనం ఆలోచిస్తే అంతా శివమయమే. బాబావారు శివరాత్రి పర్వదినాల్లో గర్భం నుండి శివలింగాలను తీసేవారు. ఈ శివలింగాలు ఈనాటికీ భక్తుల ఇళ్లల్లో వున్నాయి. బాబా వారి దివ్యహస్తాల నుండి విభూతి సంకల్ప మాత్రం చేతనే వర్షిస్తుంది. అందుకే భక్తులందరు బాబాను శివశక్తి స్వరూపంగా ఆరాధించి తరిస్తున్నారు.

సత్ససాయి బాబావారి తల్లి ఈశ్వరమ్మ సత్యనారాయణ వ్రతం గావించి, ప్రసాదం స్వీకరించిన తర్వాతనే ఈ బాలుడు జన్మించినాడు గావున, బాబావారు జన్మించగానే సత్యనా రాయణ రాజు అనే పేరు పెట్టారు. ఆశ్చర్యం ఏమంటే ఈయన జన్మించే సమయానికి ముందుగా ఇంటిలో వున్న వాద్యాలు వాటంతటవే ప్రకాశించాయట. ఆ తర్వాత మరో విచిత్రం జరిగింది. ఆ పసిబాలుడిని పరుండబెట్టగా ఒక సర్పము వచ్చి, బాబావారికి శేష పాన్పులాగా గోచరించి అంతర్ధానం అయ్యిందట. అందరూ బాబాను 'సత్యం' అని పిలిచేవారు.

సత్యం చిన్నప్పటి నుండే అద్భుతమైన మహాత్మ్యాలను చూపేవాడు. మానవాతీత శక్తులను కలిగి వుండేవాడు. ఆట పాటల్లోనూ, విద్యాభ్యాసం లోనూ కూడా తానే ఆదర్శంగా వుండేవాడు. క్రమశిక్షణతో వినయమూ, విధేయతా కలిగి వుండే వాడు. ఊళ్ళోని వారంతా సత్యంను ఎంతగానో అభిమానించేవారు. సత్యం తన 5వ ఏటినుండే తోటి పిల్లల్లో దైవభక్తితో సద్గుణాలు కలిగి వుండేలా వారిని మలిచేవారు. నిస్సహాయులైన వారిపట్ల కరుణ చూపమనేవారు. తాను ఒక పేద కుటుంబంలో జన్మించినా, తన తల్లిదండ్రుల చేత అప్పుడప్పుడూ వస్త్రదానం, అన్నదానం చేయించే వారు. ఖాళీ సంచినుండి, తనతో చదువుకునే బాలురికి ఏది కావాలంటే అది తీసి ఇచ్చేవారు. గ్రామవాసులు ఇది గమనించి సత్యంను బ్రహ్మజ్ఞాని పిల్లల గురువు అంటుండేవారు. ఒకసారి ఒక పంతులుగారు సత్యంను అకారణంగా బెంచీ మీద నిలబెట్టగా పంతులుగారు కుర్చీకి అంటుకునిపోయేలా చేశాడీ సత్యంబాబు. బాబావారికి పిల్లలంటే ఎంతో ఇష్టం. వారంతా స్వార్థం లేకుండా వుండే గొప్పవారంటారు బాబా. ఎప్పుడూ ఆ భగవంతుని తల్చుకుంటూ వుండమనేవారు. నామస్మరణం ముఖ్యంగా చెప్పారు సత్యసాయి. బాబా చిన్న తనంలో చిలిపి పనులు చేస్తుండేవారు. కొందరిని ఆటపట్టించి ఆనందించేవారు కొంటె కృష్ణుడిలా. సత్యం మహత్తులు తెల్సినవారు ఆయనను అవతార పురుషుడిగా ఎంచడం ఆరంభించారు. సత్యం తన భక్తులు కోరగానే పిప్పరమెంట్లు, డాలర్లు, తాయిత్తులూ, కురిపించేవారట. అప్పుడప్పుడూ మనందరం ఆడుకునే ఆటలే స్వామి ఆడేవారట. బాబా తన కాలును బండరాయి మీదపెట్టి కదిలించమంటే ఎంత మంది ప్రయత్నించినా వీలుగాక పోయేది. స్వామికి ఈతకొట్టడం అంటే ఇష్టం. సీతాఫలాలంటే చాలా ఇష్టం. రాగి రొట్టెలు తినేవారట. స్వామి పిల్లలకు ఎన్నో మంచి విషయాలను చెప్పేవారు. పెద్దలయం దు గౌరవభావంతో మెలగాలనేవారు. మంచి వారి

బెంగుళూరు వైట్‌ఫీల్డ్‌లోని సత్యసాయి జనరల్ హాస్పిటల్ లక్షలాదిమందికి ఉచిత వైద్యం అందిస్తున్నది. ఇంకా ఎన్నో వైద్యశాలలు పలు ప్రదేశాల్లో గ్రామీణ పేదవారికి వైద్య సదుపాయాలు అందించడం మనార్హం.

స్నేహం ఎల్లప్పుడూ చేయమనేవారు. మంచినే మాట్లాడమనే వారు. మంచి పనులు చేయమన్నారు. సాటివారి పట్ల దయ కలిగి వుండమన్నారు. ప్రేమభావంతో చూడమన్నారు. మీ మాటలు తీపిగా వుండాలన్నారు. మంచిని నేర్పమన్నారు. మంచి పెరిగేలా చూడమన్నారు. మంచిని పంచమన్నారు. అదే స్వామి తన భక్తుల నుండి కోరుకున్నది. స్వామి తనకు ఉన్నదానితోనే తృప్తి పడమన్నారు. తృప్తికి మించినది ఏమీ లేదన్నారు. తృప్తి లోపిస్తే అశాంతి చోటు చేసుకుంటుందంటారు. అసూయ పడరాదన్నారు.

అహంకారము అసలు పనికి రాదన్నారు. ఎవ్వరితోనూ దెబ్బలాడవద్దన్నారు. ఎవ్వరి మీదా నిందలు మోపవద్దన్నారు. తిట్టుకోవద్దన్నారు. ఎవ్వరి మీదా ద్వేషం పనికిరాదన్నారు. బాబా మనల్ని ఎప్పుడూ ఆనందంగా వుండమన్నారు. ఆనందమే జీవితానికి అందం అంటారు బాబా. (మహాభారతంలో కుంతీ దేవిని శ్రీకృష్ణపరమాత్మ నీకేమి కావాలి అని కోరుకోమంటే, ఆమె నాకు కష్టాలు కావాలందిట. శ్రీకృష్ణుడికి అంతా తెల్సినా ఏమీ తెలయనట్లే అదేమిటి అనడిగారట. అందుకామె



ఇచ్చిన సమాధానం మనల్ని ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది. నాకు కష్టాలు కలిగితేనే కదా నీవు మా వద్ద వుంటావు. నీ దివ్య మంగళ స్వరూపాన్ని తిలకిస్తూ, నీ సాన్నిధ్యంలో గడిపే భాగ్యం అప్పుడే కదా కలిగేది అందిట. అందు వలన కష్టాలొచ్చాయని మనం కృంగిపోరాదు. అంతటా, అన్నింటికీ ఆ భగవానుడే వున్నాడన్న నమ్మకంతో ముందుకు సాగాలి). నిజానికి సామాన్యంగా చాలా ఎక్కువ మందికి దేముడు

ప్రేమతోనే ప్రతిరోజునీ ప్రారంభించాలి. ప్రేమ తోనే రోజంతటినీ నింపాలి. ప్రేమతోనే రోజంతా జీవించాలి. ప్రేమతోనే రోజుని ముగించాలి.

బాధలు కలిగినప్పుడే గుర్తుకు వస్తాడు. కష్టాల్లో వున్నప్పుడే మనిషి అసలు నైజం బయట పడుతుందంటారు.

సత్యసాయి బాబావారికి అమ్మ అంటే చాలా ఇష్టం. తల్లికి మించినదైవం లేదంటారు. అమ్మ ప్రేమే అవాఙ్మన గోచరం. వేదాల్లో మొట్టమొదటిది మాతృదేవోభవ. భారతదేశంలో మొదటిస్థానం అమ్మదేనంటారు స్వామి. ఒకరిలో చెడును చూసే ముందు మనలో వున్న చెడుని తొలగించుకో మన్నారు.

ప్రేమతోనే ప్రతిరోజునీ ప్రారంభించాలి. ప్రేమ తోనే రోజంతటినీ నింపాలి. ప్రేమతోనే రోజంతా

ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ వ్యక్తిత్వాన్ని వికసింపజేసే (ఎడ్యుకేర్, ఎడ్యుకేషన్ ఇన్‌హ్యూమన్ వాల్యూస్) నేర్పే విద్యాలయాలను స్థాపించాలన్న కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇప్పటికే 33 దేశాల్లో పాఠశాలలు ప్రారంభించారు.

జీవించాలి. ప్రేమతోనే రోజుని ముగించాలి. అదే స్వామిని చేరుకునే మార్గం అంటారు సత్యదేముడు.

సేవ చేయడమే ముఖ్యంగా సత్యసాయి బోధించారు. సేవకుడు త్యాగమూర్తియై అందరిలోనూ భగవంతుడే వున్నాడన్న విషయాన్ని గుర్తించుకుని, తాను చేస్తున్న సేవలన్నీ ఆ భగవంతుడికే చెందుతాయన్నట్లుగా సేవ చేయాలంటారు. అలాంటివాడే నిజమైన సేవకుడంటారు స్వామి. రాజునీ, పేదనీ, పెద్దా, చిన్నా అన్న తారతమ్యాలు లేక సేవచేయువాడే నిజమైన సేవకుడంటారు.

ఎవ్వరినీ నొప్పించకుండా, తాను బాధపడకుండా, హితంగా మాట్లాడుతూ వుండటమే నిజమైన సేవకుడి లక్షణం అన్నారు పుట్టపర్తీశ్వరుడు. సేవ అనగా ఎవ్వరి నుండీ ఏమీ ఆశించక, తామరాకు మీది నీటిబొట్టులా సేవచేయువాడే ధన్యుడంటారు స్వామి. సేవ నిస్వార్థంగానే గాక నిర్మలంతోనూ, ప్రేమతోనూ నిండి వుండాలి. సేవకు ఈ పనీ ఆ పనీ ఏమీలేదు. ఆ సమయంలో ఎవ్వరికి ఏది కావాలో తెల్సుకుని మనసారా చేయునదే సేవ.

మానవ సేవయే మాధవ సేవగా స్వామి చెప్పారు. నరుడికి చేసే సేవే నారాయణసేవగా స్వామి వర్ణించారు. మీరు ప్రార్థనలు చేయొచ్చు. అయితే ప్రార్థించే పెదవులకన్నా సేవచేసే చేతులే మిన్న అంటారు సత్యసాయిబాబావారు. మీరు ఎన్ని నీతులు చెప్పినా ఆచరణయందు లేనిదే అది ఎందుకూ పనికి రానిదిగానే చెప్పాల్సి వుంటుందంటారు.

భగవంతుడు అందరికీ ఒకడేనంటారు సాయి. వివిధ కులాలవారికి వివిధమైన భగవంతుడుండడు. అంతర్యామిగావున్న ఆయన అన్ని మతాలవారికీ చెందినవాడు. ఇక ఈ లోకంలో ఎవ్వరికీ వారు తమకు నచ్చిన విధంగా ఊహించుకున్నారు.

సర్వమానవ కోటి దుఃఖాన్ని పారద్రోలి, సుఖ సంతోషాలనూ, ఆనందాన్ని కలుగజేయడమే సత్యసాయి బాబావారి యొక్క ఏకైక లక్ష్యం. దైవభక్తితో బాటుగా, దేశభక్తి ఆపైన ధర్మనిరతీ అందరికీ శిరోధార్యంగా బోధించారు.

దేవుడనగ వేరు దేశమందున లేదు
దేవుడుండు తనదు దేహమందె
పాపమనగ వేరు పరదేశమున లేదు
తాను చేయు పనుల తగిలివుండు

మన మనస్సులో ఎల్లప్పుడూ మంచి భావాలనే కలిగి వుండాలన్నారు. అలా వుంటే మనం చేసే పనులలో మనకు తెలియకుండానే కార్యసిద్ధి కలుగుతుందన్నారు. ఆ విధంగానే మనస్సులో చెడ్డ భావాలుంటే చెడే జరుగుతుం దన్నారు. శాంతి సుఖమూ ఎక్కడో లేవు. మన ఆలోచనా విధానంలోనే వున్నాయంటూ బోధిం చారు.

శ్రీ సత్యసాయి వేదోద్ధరణను, విద్వత్‌పోష ణను, భక్త రక్షణను గావింపదలచి ఆచరించి చూపించారు.

బాబావారి కార్యక్రమాలు, బాలవికాస్ కార్యక్ర మం, సత్యసాయి విలేజ్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్, శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి, శ్రీ సత్యసాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం, శ్రీసత్యసాయి విపత్తు నిర్వహణ, ఉన్నతవిద్య, వైద్యం, త్రాగునీరు అందించడం వంటి ఎన్నో సామాన్య మానవులకూ, సంస్థలకూ సాధ్యపడని విధంగా ప్రారంభిం చారు. ఎంతో నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నిరాట కంగా, నిస్వార్థంగా, ఉచితంగా నిర్వహించడం మనలను అబ్బురపరుస్తుంది. పుట్టపర్తిలోనే గాక ప్రపం చంలోని వేలాది సంస్థలు నిత్యమూ సేవ కార్య క్రమాలు ఉచితంగా ప్రేమభావంతో నిర్వహిస్తున్నారు. 166 దేశాలలో 10 వేల సత్యసాయి సేవా సంస్థలున్నాయి. ప్రశాంతి నిలయంలోని సత్యసాయి ఉన్నత విద్యాసంస్థ, సత్యసాయీ యూనివర్సిటీ, భారతదేశం మొత్తంలో జాతీయ విద్యాప్రమాణ తులనామండలి ద్వారా సేవా ఎ + + రేటింగ్ పొందిన ఒకే ఒక్క సంస్థ. ఇదిగాకుండా సంగీత విద్యాలయం, అనంతపురంలో ఒక్క (మహిళా) ఉన్నత విద్యాలయం ఉన్నాయి. ఇక వైద్యం విషయానికొస్తే పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్, 220 పడకలు గల ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావుచే 1991 నవంబరు 21న ప్రారంభించబడింది. ఇక సత్యసాయీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అన్ని హంగులూ గల 533 పడకల ఆసుపత్రి. 2001లో అప్పటి ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పాయ్ ప్రారంభించారు. ఇవన్నీ పేదవారికి ఉచితంగా వైద్య సదుపాయాలందిస్తున్నాయి. లక్షలాది మంది పుట్టపర్తిలోగాక బెంగుళూరులో కూడా ఉచిత చికిత్సను అందిస్తూ వున్నారు. అలాగే బెంగుళూరులో కూడా ఉచిత చికిత్సను అందిస్తూ వున్నారు. అలాగే బెంగుళూరు వైట్‌ఫీల్డ్‌లోని సత్యసాయి జనరల్ హాస్పిటల్ లక్షలాదిమందికి ఉచిత వైద్యం అందిస్తున్నది. ఇంకా ఎన్నో వైద్యశాలలు పలు ప్రదేశాల్లో గ్రామీణ పేదవారికి వైద్య సదుపాయాలు అందించడం గమనార్హం. సత్యసాయి సంస్థలపై వున్న నమ్మకంతో, భక్తి శ్రద్ధలతో ఎందరో దేశ విదేశాల నుండి విచ్చేసి స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని తెలిస్తే ఆశ్చర్యం వేస్తుంది. సత్యసాయి సంస్థలకు పెద్ద మొత్తాలలో విదేశాల నుండి విరాళాలు లభిస్తున్నాయి.

అనావృష్టి ప్రాంతమైన అనంతపురం జిల్లాలో అనేక మంచి నీటి ప్రాజెక్టులు లక్షలాది ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నాయి. చెన్నై నగరానికి కూడా సత్యసాయి సంస్థ ఆధ్వర్యంలో 200 కోట్ల రూపాయలపైన ఖర్చుతో నిర్మించిన ఎంతో ఉ పయోగకరమైన ప్రాజెక్టులు త్రాగునీరు సరఫరా చేస్తున్నాయి. గోదావరి నుండి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు నీరు సరఫరా, ఇంకా కొన్ని తెలంగాణా జిల్లాల్లోనూ మహారాష్ట్ర లాతూర్ జిల్లాలోనూ పెద్ద ప్రాజెక్టులను కూడా మనం చెప్పుకోవచ్చును.

ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ వ్యక్తిత్వాన్ని వికసింపజేసే (ఎడ్యుకేర్, ఎడ్యుకేషన్ ఇన్‌హ్యూమన్ వాల్యూస్) నేర్పే విద్యాలయాలను స్థాపించాలన్న కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇప్పటికే 33 దేశాల్లో పాఠశాలలు ప్రారంభించారు.

సత్యసాయి పబ్లికేషన్ ట్రస్టువారు 'సనాతన సారథి' అనే మాస పత్రికను గాక 40 భాషల్లో వెయ్యికి పైగా పుస్తకాలనూ ప్రచురించారు. సాయి గ్లోబల్ హార్మోనీ అనే రేడియో కూడా వుంది.

సేవ అనేది అత్యుత్తమ ఆధ్యాత్మిక సాధన. అందరిలో దేవుణ్ణి చూస్తూ మనిషిని సేవించండి. మానవత్వం అనే ఒకే ఒక్క కులం వుంది. చదువు బతకడానికి కాదు. జ్ఞానం జ్ఞానంగా రూపాంతరం చెందాలి. ఒకే భాష వుంది. అదే హృదయ భాష. ఒకే మతం వుంది. అదే ప్రేమ మతం.

ఇవిగాక వివిధ ప్రదేశాల్లో బాలవికాస్ ద్వారా పేద విద్యార్థులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ట్రీప్లాంటేషన్ కార్యక్రమాలు పెద్ద

బాలవికాస్ కార్యక్రమం, సత్యసాయి విలేజ్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్, శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి, శ్రీ సత్యసాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం, శ్రీసత్యసాయి విపత్తు నిర్వహణ, ఉన్నతవిద్య, వైద్యం, త్రాగునీరు అందించడం వంటి ఎన్నో సామాన్య మానవులకూ, సంస్థలకూ సాధ్యపడని విధంగా ప్రారంభించారు.

ఎత్తున నిర్వహిస్తూ వున్నారు. యోగా క్లాసులు నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షలకు ఓరియంటేషన్ కోర్సు పరిచయ తరగతులు నిర్వహిస్తున్నారు.

ఈ విధంగా దేశ విదేశాల్లో ఎంతో నియమంగా, ప్రేమ భావంతో మానవాళికి విశేషంగా సేవలందిస్తున్న సత్యసాయి బాబా వారి అసంఖ్యాక సేవా సంస్థలు బాబావారి కృషితోనే నిర్వహించబడుతున్నాయని కోట్లాది భక్తుల నమ్మకం.

సత్యసాయి సమితి చిహ్నం ఐదు దళాల పద్మం. ఈ ఐదు దళాలు ప్రేమ, శాంతి, సత్యం, ధర్మం, అహింసలకు చిహ్నాలు. జనసేవను జనార్ధన సేవగా చేయాలి. అఖండ జ్ఞాన జ్యోతిని, ప్రేమ జ్యోతిని ప్రజ్వలిం పచేయాలి.

సమాజంలో ఆదర్శంగా జీవిస్తూ, ప్రేమ, సహకారము, త్యాగము, సమత, క్షమత, సామరస్యము మొదలైన దివ్యగుణాలను మన ప్రవర్తన ద్వారా వ్యాపిం పజేయాలి. సాయిరాం.

-దా॥ పులివర్తి కృష్ణమూర్తి
సెల్: 9949092761

నవ్యం !
దివ్యం !
కార్తీకం మారుమ్రోగే నిరంతరమైన
శివనామస్మరణతో భవ్యం !!!
-అంగర వెంకట సత్య గోపాలస్వామి,
తూరంగి ,కాకినాడ.

కరము
వరము
భర్త అడుగుజాడల్లో నడవడమే
భార్యకు అవసరము
-ద్విభాష్యం నాగలక్ష్మి
అనకాపల్లి

ఒత్తులు
గమ్మత్తులు
పొడుపుకథలు, జాతీయాలు,
పద్యాలు తెలుగుభాష సొత్తులు.
-ఋష్యశృంగు ఢిల్లేశ్వరరావు
సారవకోట

క్షణం
అనుక్షణం
క్షమించడం అనేది గొప్ప ఉదార
లక్షణం
-శ్రీవాణి, తెనాలి

లోకం
నాకం
ఆచరణ సుశ్లోకం అయినప్పుడే
కార్తీకం పినాకం.
-దా.రామదుగు వేంకటేశ్వర శర్మ.
హైదరాబాదు.

సంఘర్షించకు
విమర్శించకు
జీవితంలో చెడు వ్యసనాలను
ఎప్పుడూ అనుసరించకు.....!!
-ఎల్.హృషికేశ్ (6.వ.తరగతి)
హైదరాబాద్

సరాగం
పరాగం
నవకోమల సమీరాలను
హాయిగొల్పు చెలియ నవరాగం
-వై.పద్మ
హైదరాబాద్

బరువు
మరువు
గురువు అండతో సులువవుతుంది
బ్రతుకు తెరువు
-విత్తనాల విజయ కుమార్
హైదరాబాద్

న్యస్తాక్షరి
పంచాక్షరి
నలుగురు కూర్చుని సరదాగా
పాడుకునేదే అంత్యాక్షరి.
-కామేశ్వరి వాడ్రేవు
హైదరాబాదు

కూచి
సూచి
మనిషికి తన మనస్సాక్షే నిజమైన
దిక్సూచి
(కూచి = పదునైన, సూచి = సూది)
-నెల్లుట్ల శ్రీనివాసులు
చెన్నై

పంచుతాం
పెంచుతాం
మాకు గనక అవకాశం
రాలేదనుకో -ముంచుతాం.
-శ్రీ పెరంబుదూరు నారాయణ రావు
హైదరాబాద్.

నిలిచేవారు
గెలిచేవారు
ప్రతిభతో శిల్పులు బండరాయిని
భగవంతునిగా మలచేవారు..
-సంధ్య జంగాల (భాస)
కంకిపాడు

సిగ్గులు
నిగ్గులు
స్త్రీలు కోరతారు మల్లె మొగ్గలపై
మొగ్గులు!
-ఎన్ ఆర్ తపస్వి
చెన్నై

అక్షణం
తక్షణం
గిరగిర తిరుగు బొంగరం,
చతికిలబడు మరుక్షణం
-ఐ సత్యనారాయణ,
విశాఖపట్నం

చలువ
వలువ
సంప్రదాయాలకు భారతీయ
మగువలు ఇస్తారు విలువ
-కానుకొలను లక్ష్మీ సీత
హైదరాబాదు

అధీనం
స్వాధీనం
మనసుకు లేకుంటే కాకతప్పదు
పరిస్థితి పరాధీనం!
-బత్తిన గీతాకుమారి
సత్తుపల్లి

చేద్దాం
చూద్దాం
మాటలతో సరిపెట్టే నాయకుల్ని
ఆచరణకై నిలదీద్దాం
-పొన్నాడ వరాహ నరసింహులు,
ఆమదాలవలస.

నీరాలు
తీరాలు
ఆటుపోటుల పయనంలో నేర్పును
జీవన సారాలు.
-భాగ్యశ్రీ ముత్యం
కొవ్వూరు.

ఇంతే
వింతే
జరిగేవి జరుగుతున్నవి
అప్రమేయం కర్మఫలం -అంతే !
-కరకవలస భాస్కరరాజు, సింహాచలం ,విశాఖపట్నం

అన్నదాత
జ్ఞానదాత
అందరికీ ఎల్లప్పుడూ కురిపిస్తాడు
దీవెనలు ఆవిధాత
-శాంతమూర్తి
హైదరాబాద్

వేదము
నిర్వేదము
విద్యలతో తత్వజ్ఞానం నేర్చినా -
వదిలిపెట్టదు ఖేదము
-డా.పి.వి.రామ కుమార్
హైదరాబాద్

అతివాదులు
ఉగ్రవాదులు
ఈకాలం అరుదుగా కనిపిస్తున్నారు
మితవాదులు సౌమ్యవాదులు
-ఉపద్రష్ట సుబ్బలక్ష్మి
హైదరాబాద్

రాజ్యము
భోజ్యము
మాటలతో మాయజేసేవాళ్ళు
సమాజానికి చేసేది పూజ్యము.
-సింహాద్రి వాణి
విజయవాడ.

మనుజులు
అనుజులు
కలహాలతో కక్షలతో సోదరులెప్పుడు
కాకూడదు దనుజులు
-కపిలవాయి అశోక్ బాబు
నాగర్ కర్నూల్

సనాతనం!
అధునాతనం!
కొత్తదైనా పాతదైనా -మంచినే
స్వీకరించాలి మనం!
-సిహెచ్.వి. బృందావన రావు
నెల్లూరు

ప్రకృతి
వికృతి
ఎవరి ప్రతిభకు వారే ఇచ్చుకోవాలి
ఆకృతి
-ధరణికోట శివరామప్రసాద్,
హైదరాబాద్

గుట్టు
గట్టు
అవధులు దాటితే అదిక చేస్తుంది
రట్టు
-రావెల పురుషోత్తమరావు
అమెరికా

మోకరించు
స్వీకరించు
సృష్టిలో జీవించే తోటి
మూగజీవాలను కనికరించు!
-గోపరాజు వెంకట సూర్యనారాయణ
హైదరాబాదు.

మురిసిపోవాలి
కలిసిపోవాలి
జనహితం కోసం కష్టాలు ఎదురైనా
మరచిపోవాలి
-యన్.కే. నాగేశ్వరరావు,
పెనుగొండ.

రక్తము
నక్తము
శరీరం సహకరించకుంటే ఉప
వాసం వుండకపోవడమే యుక్తము
-డాక్టర్ వరలక్ష్మి హరవే,
బెంగుళూరు

గెలుపు
మలుపు
మదుపరుల లాభాలకు ట్రంపు
తెరిచె తలుపు
-కాళీపట్నపు శారద
హైదరాబాదు

క్షయాలు
అక్షయాలు
పిల్లలకి నేర్పండి - ఇదివరకు
బోధించని విషయాలు.
-కే. ఎం. కే. మూర్తి
సికింద్రాబాద్

పేరడి
ఆరడి
ధనార్జనే ధ్యేయంగా చేయకు
మాయమాటల గారడి
-ఇలపావులూరి రాజ్యలక్ష్మి
హైదరాబాద్

కట్టు
బొట్టు
తీరుగా వుంటేనే అందానికి మొదటి
మెట్టు.
-అల్లంరాజు రాధాకుమార్ (రాధాయి)

భయము
వినయము
అపేక్షవుంటే భగవంతునిపై బ్రతుకు
సర్వత్రా విజయము.
-పుష్ప వేజ్బట శర్మా.
భువనేశ్వరము,ఒడిశా.

పొగులుతుంది
రగులుతుంది
భేదాలు, వాదాలు మీరితే వేదనే
మిగులుతుంది
-సుధా స్వామి
విశాఖపట్నం

హయము
రయము
చలనశక్తి కొలమానం - మనసుకు
నిశ్చలతే నయము
-పి.బాలాత్రిపుర సుందరి
హైదరాబాద్

గణాలు
గుణాలు
పైవాడి చేతిలో ఉన్నాయి మన
-జననమరణాలు.
-బిక్కునూరి రాజేశ్వర్ నిర్మల్

శోధించు
ఛేదించు
నిన్నటి ఓటమి గురించి చింతించకు
రేపు సాధించు...!!
-శ్రీమతి భారతీ కృష్ణ
హైదరాబాద్

పుస్తక సమీక్ష

సముద్రమంత కర్తవ్యం తెలియ చేయటం



ప్రతులకు: విశాలాక్షి సాహిత్య మాసపత్రిక, 27-5-487, పద్మావతినగర్, ఎస్‌విజిఎన్ కాలేజీ దగ్గర, బాలాజీ నగర్ ఎక్స్‌టెన్షన్, నెల్లూరు-524 002 సెల్: 94405 29785

సముద్ర వసతే దేవీ
పర్వతస్థన మండలే
విష్ణుపత్నీ నమస్తుభ్యం
పాదస్పర్శ క్షమ స్వమే!!

అంటూ భూమాతకు వందన మిడుతూ మన ప్రాతఃకాలాన్ని ప్రారంభిస్తాము. నాటి శాస్త్రం, నమ్మిక ప్రకారం సప్త సముద్రాల్లో భూమి మంచుగడ్డలా తేలుతున్నది. విజ్ఞానం విస్తరిల్లి, సముద్రాలే భూమ్మీద ఉ న్నాయని తరువాత తరువాత తెలుసుకున్నాము.

ఏదేమైనా, ప్రాణికోటి మనుగడకు జలం అవసరం. ఈ అపార జలరా శిలోంచే సూర్యుడు నీటిని సంగ్రహించి వర్షం రూపంలో తిరిగి అందిస్తున్నా డు. గాలి, తరువాత నీరు ప్రాముఖ్య త ఇంత అంతా కాదు. ఎంతో - ఇది గ్రహించిన విశాలాక్షి సాహిత్య మాసపత్రిక వారు జనావళికి నీటి ప్రాముఖ్యత తెలియ చేయదలి చారు. పుణ్య దంపతులు కీ.శే. ఆళ్ళ దశరథ రామిరెడ్డి శ్రీమతి వీర రాఘవమ్మ గారల ఆర్థిక సహాయంతో **"సము ద్రం"** అన్న వస్తువుతో కథల పోటీ నిర్వహించి, బహుమతి పొందిన కథలు, మరికొన్ని మంచి కథల్ని కలిపి మొత్తం 22 కథలతో ప్రచురించిన ప్రత్యేక సంచిక ఇది.

పోటీ నిభందనను బట్టి ఈ కథల న్నింటా సముద్రం ఉంది. ఆ సముద్రం ఎలా ఉండేదో, ఎలా ఉంటున్నదో, ఎలా ఉండకూడదో, ఈ కథలు వివరి స్తాయి.

సమాజానికి **'హితం'** చేకూర్చే సదుద్దేశంతో ఎంపిక చేసి ప్రకటిం చిన కథలివి. సంకల్పించిన ఆ పుణ్య దంపతులకు, సహకార మిచ్చిన విశా లాక్షి మాసపత్రిక యాజమాన్యా నికి మనందరం కృతజ్ఞతలు తెలుపుకో వాలి.

ఎందుకంటే చెరువు, కుంట, ఏరు, నది, చివరకు సముద్రం- ఏ జలరాశిని చూసినా అది కలుషితమ వుతున్న తీరు చూస్తే మనసు కకా వి కలం అవుతుంది. మనిషి తన ముందు మాపు లేమి చర్యలతో భూగర్భ జలాల్ని సైతం కలుషితం చేస్తూ తానున్న కొమ్మను తానే నరుక్కుంటు న్నాడు. ఈ ఇరవయి రెండు కథల్లో కథకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా మనిషి మరి ఇతర జీవజాలం సముద్రం మీద ఎలా ఆధారపడి ఉ న్నారో తెలిపే ప్రయత్నం చేసారు.

తమ కథా కథన నైపుణ్యత, శైలీ శిల్ప విన్యాసం ఎత్తుగడ ముగింపులు చదువరి మనస్సుకు హత్తుకుపోయేలా చేసిన ప్రయత్నంలో చేయితిరిగిన సింహా ప్రసాద్, మణి వడ్లమాని, దిన వాహి సత్యవతి, గన్నవరపు నరసింహ మూర్తి, బి. నర్సన్ లాంటి ప్రముఖులు ఉన్నారు. జుజ్జూరి వేణుగోపాల్, మీనాక్షి శ్రీనివాస్, దుద్దుంపూడి అనసూయ, టి.వి.ఎల్ గాయత్రి, పోరాల శారద లాంటి వర్ధమాన రచయితలు ఉన్నారు. అందరి ఆవేదన ఒక్కటే పర్యావరణంలో ప్రముఖ భాగమైన నీరును కలుషితం చేయవద్దని! జీవ మనుగడలో భాగమైన నీటిని పరిరక్షించుకోవాలని!!

ప్రథమ బహుమతి పొందిన 5 కథల కేటగిరీలో జుజ్జూరి వేణుగోపాల్ కథ **'గుర్రాలు'**లో సముద్ర తీరానికి వచ్చే సందర్శకులను గుర్రమెక్కించి అటూ ఇటూ త్రిప్పి పొట్టపోసుకునే కొము రయ్య, ఆయన స్నేహితుడు సీను, ఆత్మహత్య చేసికుందుకు వచ్చిన విద్యార్థి శేఖర్‌కు సముద్రం ఎన్నో పాఠాలు నేర్పుతుంది. కడుపు నింపేందుకు ఆహారం, భరోసా ఇస్తుంది. స్థిత ప్రజ్ఞత నేర్పుతుంది.

భాష రాదు. తెలియని చోటు. చంకలో నాలుగేళ్ళ కుర్రాడు. పాకిస్థాన్ వాళ్ళు పట్టుకుపోయిన తన భర్త మల్లేశు కొరకై నాఘా బార్డర్ మీద ఎదిరి చూస్తుంది మల్లి. భర్త తమ జలల్లోకి ప్రవేశించాడన్న అభియోగం. విడుదలై వచ్చాక కూడా మల్లేశుకు **'చచ్చినా బతికినా వాళ్ళ తల్లి సంద్రమే. 'అదే మన తల్లి తండ్రి'** అంటూ సొంతూరు పయనమవుతారు మీనాక్షి శ్రీనివాస్ కథ **"దూరపు కొండలు"**లో. కష్టాలే మనిషికి ధైర్యాన్ని చిక్కబట్

అక్షర యజ్ఞం అక్షరాస్త్రం



ప్రతులకు:
-డా.తెలుగు తిరుమలేష్
9908910398

తెలుగు భాష ప్రాచీన మైన భాష. పూర్వకాలం నుండి ఎంతో మంది రాజుల సభలలో సత్కారం పొందినటువంటి రాజ భాష మన తెలుగు భాష. అటువంటి భాష నేడు పరాయి భాషల ప్రాబల్యంతో ప్రాధాన్యత తగ్గుతోంది. అటువంటి సందర్భంలో అంపశయ్య మీద ఉన్న తెలుగు భాషకు తన కలం ద్వారా ఊపిరి అందిస్తూ తన రచనలతో తెలుగుభాషకి వెలుగు తెస్తున్న డా॥ తెలుగు తిరుమలేష్ ఎంతో స్ఫూర్తిదాయకులు.

తన యొక్క నిశిత దృష్టితో సమాజంలోని లోపాలనే కవితాస్త్రాలుగా, సమాజ చైతన్యమే ధ్యేయంగా, అక్షరాలే ఆయుధాలుగా అక్షర యజ్ఞం చేస్తూ తన కలంతో సంధించినది ఈ అక్షరాస్త్రం.

తన అభ్యుదయ భావాలతో, సమాజ హితాన్ని కోరుతూ, సామాజిక స్పృహ కలిగి సమాజాన్ని చైతన్య పరుస్తూ రాసిన కవితల సమాహారం ఈ అక్షరాస్త్రం.

తన ఎదుగుదలకు అహర్నిశలు కృషిచేసిన తల్లిదండ్రులకు అంకితమిస్తూ రాయడం కవి డా॥ తెలుగు తిరుమలేష్ గొప్పతనంకి నిదర్శనం.

ఈ అక్షరాస్త్రం కవితాసంపుటిలో ముందుగా **విశ్వాది శక్తి అమ్మ** అంటూ అమ్మకు అగ్రతాంబూలం ఇచ్చాడు. పురిటి నొప్పులు భరించి పసి పాపలకు ప్రాణం నిలిపి అమృతం వంటి ప్రేమ ను పంచేది అమ్మ అని అమ్మను కీర్తిం చాడు.

అలాగే **మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేవి పండుగలు** అని దీపావళి సంక్రాంతి గూర్చి చెడు పైకి మంచి విజయం చీకటిని పారదోలి వెలుగులు విరజిమ్మే చైతన్య దీప్తుల శోభావళి దీపావళి.

భోగ భాగ్యాలను సిరి సంపదలను రైతులకు అందించే సంతోషాల పండుగ సంక్రాంతి అంటూ పండగల ప్రశస్తాన్ని చక్కగా వర్ణించారు.

పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అని, ఆత్మీయతకు, పైరు పంటలకు పుట్టినిల్లు అని, కలగలుపు కలిగెను పల్లె కుటీరవములు పైరు పంటలతో మురిసెను పశు సంపదలు అంటూ పల్లె సోయగాన్ని కళ్లకు కట్టినట్లు లిఖించాడు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజా ఆయుధం ఓటు అంటూ ఓటు యొక్క విలువను చక్కగా తెలిపారు.

ఇంటికి పెద్ద గడపలువృద్ధులు వయసు చేత వృద్ధులు అనుభవంలో మహర్నులు అంటూ వారి యొక్క ప్రాధాన్యతను అద్భుతంగా చెప్పారు.

అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్న కాళోజీ మాటలను ఆయన సాహిత్య సేవలను కవితలో చక్కగా వర్ణించారు.

స్నేహానికన్న మిన్న లోకాన లేదు అన్నట్టుగా కల్మషం లేకుండా కాటి వరకు ఆత్మీయంగా సాగేది స్నేహం అని స్నేహబంధం విలువను తెలిపారు.

రైతు దేశానికి వెన్నముక అతడు అలిగితే లేదు మనకు అన్నమిక అంటూ రైతు యొక్క గొప్పతనం తెలిపిన రైతు బిడ్డ మన కవి డా తెలుగు తిరుమలేష్.

కులం ఇంటి గడప వద్ద మతం పూజ గది వద్ద ఆగాలని సమాజంలో మానవత్వమే మతంగా ఐక్యమత్యమే కులంగా వెల్లివిరియాలని కులాంతర సవ్వడి కవితను సంధించాడు.

చివరగా నాన్న కనిపించే దైవం అని కుటుంబం సుఖం కోసం చేసేను త్యాగం అని నాన్నకు గౌరవం ఇచ్చారు.

ఈ విధంగా తన యొక్క అక్షరాస్త్రం కవితా సంపుటితో సమాజాన్ని చైతన్య పరుస్తూ, అక్షర యజ్ఞం చేస్తూ, ఎంతోమంది భావి కవులకు ఆదర్శంగా నిలిచిన డా॥ తెలుగు తిరుమలేష్ ఎంతో హర్షనీయుడు.

చిన్న వయస్సు లోనే తన యొక్క సృజనాత్మకత దృష్టితో సాహిత్య సేవ చేస్తూ ఎన్నో పురస్కారా లు పొందాడు. ఈ విధంగా తెలుగు భాషకు సాహిత్య సేవ చేస్తూ,మరిన్ని సాహిత్య పురస్కారాలు అందుకో వాలని ఆశిస్తున్నాను.

-అమీర్ భాష
9642480702

పుస్తక సమీక్షలు

మనిషిని మేలుకొలిపే సంపుటి "భావ కదంబం"

ప్రతులకు:-
శ్యాంప్రసాద్ రెడ్డి కోర్మిపాటి
9550463236

మనసైనది రాయకుంటే ఎలా? అంటూ మనసులోని భావాలన్నింటినీ "భావకదంబం"గా అందించిన మనసుకల రచయిత శ్యాంప్రసాద్ రెడ్డి. పరిశీలన గుణం, స్పందించే గుణం ఈ రెండు కవికి చాలంటాను అయితే వీటి వెనుక హృదయం ఉండాలి. సమాజాన్ని పరిశీలించి, హృదయముతో స్పందించి, భావాలను కవితా సంపుటిగా తీసుకురావడం అభినందనీయం.

కవిని కాదు, కవితారీతులు నాకు తెలియదంటూనే కవితాత్మకంగా కవిత్వం చెప్పిన రచయిత నిరాడంబరులు, నిరహంకారులని అర్థమవుతుంది. కవిత్వం చాలావరకు ఆత్మాశ్రయమే అయినా విరివిగా వస్తువులను ఎంచుకున్నారు. సంపుటిలోని పలు కవితలు సామాజిక, ధార్మిక, దేశభక్తి ప్రబోధాత్మకంగా పటుత్వాన్ని కలిగి ఉన్నవి. అనేక కవితల్లో సహజమైన అంత్యనుప్రాస అలరింపజేస్తుంది. అల్ప అక్షరాలతో అనల్ప భావాలను వెదజల్లిన కవితలు మరెన్నో. పద సంపద కొదువలేన ంతగా..... బలంగా, భావ సంపద అదుపులే నంతగా.... వేగంగా ప్రకటించటం ఈ రచయితకే చెల్లింది.

కవికి జీవితానుభవం ఎక్కువ. అందుకే "జీవితం" కవితలో అక్షరాలతో ఆడుకున్నారు. జననం, మరణం, పయనం, తోరణం, పోరాటం, ఆరాటం, కోలాటం, ఊగిసలాట, దోబూచులాట, సోపానపు ఆట, చదరంగం, రణరంగం, బొంగరం, క్షణభంగురం, అమరం, అజరామరం వంటి పదాలతో జీవితాన్ని హృద్యంగా చెప్పారు. "అనంత గమనం" లో విచ్ఛిన్నమవుతున్న వివాహ వ్యవస్థను గుర్తు చేస్తూ, భార్యాభర్తల అనుబంధం ప్రాధాన్యతను చెప్పుకొచ్చారు. "నువ్వు ఏడుస్తూనే ఉండు నేను నవ్వుతూనే ఉంటా" కవిత ద్వారా ఈర్ష్యా ద్వేషాలను విడిచి జీవించాలనే సందేశం సర్మగర్భంగా నొక్కి చెప్పారు రచయిత. "దేవుడు దీవించాడు" అంటూ అమ్మలో అందరినీ, అన్నింటిని ఇచ్చాడని అమ్మ గొప్పతనాన్ని కవిత్వంలో పంచారు. "పెళ్లి సందడి"లో సాంప్రదాయ వివాహ పద్ధతిని కళ్ళ ముందు నిలబెట్టారు. సామాన్యుడి సైకిల్ గురించి చెబుతూ బాలగేయం లాంటి కవితని రాసిన విషయం పాఠకులకు ఇట్లే తెలిసిపోతుంది.

నిరీక్షణ, జ్ఞాపకాలపుటలు, పాదాక్రాంతం, ఎదురుచూపులు, నీకు తెలుసా, ఇలా సాగనీ ప్రియా, రారాధా నా ప్రియ, నడిచిరా నా ప్రియ, తకిట తకధిమి కవితల్లో భావకవి కృష్ణశాస్త్రిలా ఊహాసుందరిని సృష్టించుకున్నారో, గతకాలపు మధుర అనుభూతులో, భార్యని ప్రేయసిగా ఊహించుకొని రానుకున్నారో కానీ అన్నియు సుమధుర సుస్వర మధుర కవితలే.

"నిర్భయ"కవితలో రచయిత భావావేశాన్ని "వావి వరస మరచిన జాతిని సవుంసకుల చేయమని" దేవతలకు వినిపించేలా ప్రకటించాడు. 'పీఎసెల్వీ' లో దేశభక్తిని, 'అమ్మ భాష'లో భాషానురక్తిని, 'ఇది జన ఉగాది' లో హిందూ ధర్మ ప్రశస్తి ని చాటి చెప్పారు. "గాంధారం గొల్లమంటుంది" కవిత మధ్య యుగాలనాటి మతమౌఢ్యమూలాలను ప్రశ్నిస్తుంది. మానవత్వ రక్షణకు క్రూరత్వం అంతం కావాలని కవి అంతరంగం. విస్తరిస్తున్న మతమౌఢ్య ఛాయలను "షరియా కోరలు చాస్తోంది, తుపాకి గొట్టం చట్టం చేస్తోంది" అంటూ ధ్వనిస్ఫోరకంగా ఉగ్రమనన్తత్వాలను ధైర్యంగా దునుమాడారు. "పరాన్నభుక్కులు", "అక్షరం అమ్ముడుపోయింది" కవితలలో వాళ్లే....వాళ్లే..... అంటూ హిందూ వ్యతిరేకుల కుట్రలను బట్టబయలు చేశారు. 'దేశం గీశం జాన్తానై యని వేషాలెన్నో వేస్తోంది మోసాలెన్నో చేస్తోంది' అని చైనా, పాకిస్తాన్ లకు వంత పాడే కలాలను కడిగిపారేశారు. అసంపూర్ణ తైల వర్ణచిత్రంలో 'విప్లవపు పసిగుడ్డు' విధ్వంస సిద్ధాంతాన్ని ఆవిష్కరింపజేశారు. ఇలా అనేక కవితల ద్వారా సాహితీ, సామాజిక, చారిత్రక రంగాలలో చొరబడిన భీభత్సకారుల్ని చెడుగుడి ఆడుకున్నారు.

రచయిత శ్యామప్రసాదులు కావున శ్రీకృష్ణుడే ఇష్టసఖుడేమో.... పలు కవితలను జగద్గురువు పై సృష్టించారు. "మీ కన్నవాడు మీ కన్నా మిన్నవాడు" అంత్యప్రాసలతో కన్నయ్యకు పట్టాభిషేకం చేసింది. "కలుద్దాం కడుగుదాం" అంటూ సమాజంలోని దుర్మార్గాలను చెండా దేందుకు ఒక్కసారైనా కన్నీరు కార్చే ద్దామంటూ పిలుపునిస్తారు రచయిత. "కల్లోలిత కలం"తో కవితా సంపుటిని పూర్తిచేస్తూ - నా కలం రేపిన కల కలం తప్ప, నా తప్పేం లేదు'అంటూ కవితలన్నింటితో కవిత రాయడం ఈ సంపుటి ఓ విశేషం అయితే, ముగ్గురు లబ్ధ ప్రతిష్ఠితులతో ముందుమాట రాయించటం మరో విశేషం. ద్దాం.

- సాకి
9951172002

నేను అడవిని మాట్లాడుతున్నాను

కథ

"నేను అడవిని మాట్లాడుతున్నాను"

ఆ శబ్దం నలుదిక్కులు బిక్కటిల్లేలా వినిపించింది. ముగ్గురము ఒకరి చేయి ఒకరు గట్టిగా పట్టుకున్నాము. ఆ శబ్దం ఏమిటా అని బిత్తరపోయి చూస్తున్న మాకు ఏమి కనిపించలేదు.బహుశా ఎవ్వుడు ఈ చోటుకు వచ్చి ఎరగం కదా మా భ్రమేమో అనుకున్నాము.

రివ్వున హోరు గాలి ఎగిసింది.ఎండిన ఆకులు మా మొఖాలపై పడుతున్నాయి.

"స్వప్న ఆగు అటువైపు వెళ్ళకు"భయంగా అంది రాధిక.

అడవి వర్షానికి తడిసిన కురులను విరబోసుకుని దువ్వుకుంటున్నట్టుంది.

గాలి తన దిశను మార్చుకుని మరోదిక్కు వెళ్తుంది.

"ఎవరు?" ఉండచుట్టుకు పోయిన గొంతుతో మెల్లగా అన్నాను.

"నేను అడవిని"

"నువ్ ... అడవివా?"

"అవును"

"మాతో ఏం పని మాకు భయంగా వుంది" స్వప్న చేతికి తాకిన కొమ్మలను జరుపుకుంటు అంది.

"నేను మీ దగ్గరకచ్చానా? మీరు నాదగ్గరకు వచ్చారా?" భీకరమైన శబ్దంతో గాలితో కలిసి అంది.

"మేమే.వచ్చామనుకుంటా" అన్నాను.

దూరంగా ఎక్కడో ఎవ్వరో గాండ్రించింది.రాధిక నా చేయి గట్టిగా పట్టుకుంది.

మనిషి పుట్టుక మొదలైందేగా అడవిలోనయ్య, అత్యాశతో ఆ అడవిని గుట్టలను అంతం చేస్తే మనిషిపుట్టుక మళ్ళీ మొదటికస్తది.

"ఎవరికైన ఫోన్ చేద్దామనుకుంటే ఇక్కడ సిగ్నల్ వచ్చి చావదే" చిన్నగా అంది స్వప్న.

"భయపడకండి నేను మీతో మాట్లాడాలి ముందు నా బిడ్డలందరి ఆలన పాలనా చుశాక మీ దగ్గరకస్తాను, అప్పటి వరకు మీరు ఎక్కడికి వెళ్ళవద్దు."శాసిస్తు అంది అడవి.

"అలాగే అమ్మ మీరు మీ పని చూసుకోండి మేం ఎక్కడికి వెళ్ళము" నేను చేతులు నలుపుకుం టు అన్నాను.

"అయినా నన్ను దాటుకుని వెళ్ళడం అసం భవం" అంటు అడవి తన ఒడిలోని పిల్లలను చూసుకోడానికి వెళ్ళింది.

ఒక్కో జీవజంతుజాలాన్ని పలకరించి వారి ఆలన పాలనా చూసుకుంటుంది.

అడవి తీరును చూసి ముచ్చటేసింది ఒకటా రెండా తన ఒడిలో ఎన్ని జీవులో మనం మనుషులం మనకు ఎన్ని అంతరాలు ఉన్నోడు లేనోడు ఈ కులం ఆ కులం అరే అవేవి తనకు తెలియవే కొండంత ప్రేమ పంచడానికి దానికున్న శక్తి మనకెక్కడిది.

పక్కనే వున్న గందపు చెట్టు ఎంత సువాసన వెదజల్లుతుంది,మద్ది చెట్టేమో కాస్త కిందకు ఒంగి ఒయ్యారంగా నడుమును ఊపుతుంది.కుంకుడు చెట్టు మీదనుండి కాయలు రాలుతుంటే ఎండిన ఆకులపై పడి టప్ ..టప్ మని శబ్దం వస్తుంది.ఇప్ప పూపూ చెట్టు పక్కనే వుందేమో నాసిక పుటలకు చేరి మత్తెక్కిస్తుంది. వెదురు కొమ్మలైతే నాజుకు నెరజాన నడిచినట్టు వన్నెలు ఒలకబోస్తుంది.జిట్టేగిపై కొండచిలువ మెలికలు తిరుగుతుంది.నా మనసుకెందుకో అనిపించింది అడవి పర్యావరణ సమతుల్య వనరు అని.

"అక్కడేదో జలపాతం వున్నట్టుంది"

"నిజమే! నాకు ఆ నీటి శబ్దం వినిపిస్తుంది"

"అయితే ఆ దిశగా వెళ్దాం పదండి"

అడవి మధ్యలో ఉంది ఆ జలపాతం. ఎంతో పైనున్న కొండపై నుండి జారుకుంటు వస్తుంది. ఒక్కోపాయగా విడిపోతు సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంది.ఆ దృశ్యం చూడడానికి రెండు కండ్లు చాలలేదు ముగ్గురం ఆ నీటిలో తడుస్తు ఆడుతు పాడుతు ఆ అందాలను మా కెమరాలో బందించుకున్నాము. సమయం ఎక్కువగానే గడిచిందని కడుపులో ఆకలి గుర్తుచేసింది. అప్పుడు తేరుకుంటేగాని తెలియలేదు మబ్బు చీకటి పరుచుకుందని.

"అయ్యో! చీకటైందే?" స్వప్న భయంగానే అంది.

"అయినా ఇప్పుడు ఏం చేస్తాం ఈ అడవిలో మనం చీకట్లో ఎక్కడకని వెళ్ధాం." రాధిక బ్యాగు కిందవేస్తు అలసిపోయినదానిల కింద కూర్చుంది.

"తప్పదు మరి ఇప్పుడు ఈ అడవి దాటగలమా? ఉదయం వరకు మనల్ని మనం రక్షించుకుంటు వేట్ చేయాల్సిందే" నేను పక్కనే వున్న బండరాయిపై వాలాను.

"మరి పులులు,సింహాలు అవి మనల్ని ఏంచేయవా? అమ్మ నాన్నకు కూడా చెప్పలేదు వాళ్ళు ఎదురు చూస్తారేమో!" అమాయకంగా అంది స్వప్న.

"భయపడకు మనం వాటి కంరపడకుండా జాగ్రత్తగా ఈ రాత్రి గడుపుదాము" అన్నాను.

"అజయ్ వస్తే బాగుండేది,వాడికి ఈ అడివంత కొట్టిన పిండని చెప్పాడు, వాళ్ళ నాన్న ఫారేస్టు ఆఫీసర్ గదా వాడి చిన్నప్పటి నుండి ఎన్నోసార్లు ఇటు వచ్చాడంటా" రాధిక ఏదో తీగ మొక్కను లతలా చెట్టుకు చుడుతు అంది.

"అయినా వాడిని పెండ్లి కొడుకును చేశాక భయటకు పంపరు గదా! మధ్యాహ్నం వరకే వెళ్ళి రమ్మని చెప్పాడు వెంట ఎవరినైన పంపుతానన్నాడు మనమే వద్దన్నాము, అయినా ఈ అడవిలో ఈ వైపు కృరమృగాలుంటాయి వెళ్ళకండని కూడా చెప్పాడు మనం వింటే గదా. వాళ్ళు ఎంత కంగారు పడుతున్నారో. స్వప్న షూస్ లేస్ కట్టుకుంటు అంది.

"చేతులు కాలాకా అకులు పట్టుకున్నట్టు ఇప్పుడు ఆలోచించేం ప్రయోజనం ముందు ఈ రాత్రి గడవాలి ఉదయమే ఎక్కడ సిగ్నల్ దొరుకుతుందో చూసుకుని అజయ్ కి ఫోన్ చేస్దాము"అన్నాను.

"నేను ఆ టేకు ఆకులు తీసుకువస్తాను మీరిక్కడే కూర్చోండి"అన్నాను

"జాగ్రత్త" స్వప్న నావైపు చూస్తు అంది.

"ఏం కాదులే" అంటు కాస్త ముందుకు వెళ్ళి టేకు ఆకులను తీసుకువచ్చాను.

రాధిక జలపాతం నుండి జారే నీళ్ళు బాటిల్లలో పట్టింది.తెచ్చుకున్న పార్శిల్ మధ్యహ్నమే తినడంతో అటుకులు మాత్రమే ఉన్నాయి. మధ్యహ్నం కాస్త వర్షం పడి వెలిసింది గదా వాతావరణం చల్లగానే వుంది.కింద బురదగా ఉన్నప్పటికి ఓ బండరాయి మాకు కూర్చోడానికి ఆశ్రయమిచ్చింది.

అటుకులు టేకు ఆకులలో వడ్డించింది స్వప్న.

లేడిపిల్లలు తల్లివెంట పొదలచాటు నుండి ఒకదాని వెనుక ఒకటి పరుగు పెడుతున్నాయి.

గాలి బావ అడవితో సరసమాడుతున్నాడేమో! ఒక్కసారి తన ఒళ్ళంతా సుతిమెత్తని వన్నెతో మెలికలు తిరిగింది.

నేను అడవిని తేరిపార చుశాను.అడవెందుకో నాకు కొత్తగా కనిపిస్తుంది.పుస్తకాలలో చదవడమో, సినిమాలలో చూడడమేగాని ప్రత్యక్షంగా చూడడం ఇదే ఫస్టుకదా అందుకేనేమో!

నా మనసు ఆలోచన సుడులలో మిలితమై గతం జ్ఞాపకాల మజిలిలో ఊరి పొలిమేరలను దాటుకుని ఊరిలోకి అడుగుపెట్టింది.

×××××

గ్రీష్మ ఋతువు

నేను పుస్తకాల బ్యాగ్ తీసుకుని బడికి వెళ్తున్నాను.నాయన చుట్టు పక్కల వాళ్ళతో ఎడ్ల బండి కట్టుకుని జంగల్కి పోతాండు.

అప్పుడు జంగల్ అంటే తెల్వదు.అమ్మ సద్ది గట్టి నాయన కిచ్చింది.

"అమ్మ జంగల్ అంటే ఏందే" తెలుసుకోవాలన్న ఉత్సుకతతో అన్నాను.

"జంగల్ అంటే అడవి నాయన"నా తలదువ్వి ఫౌడర్ రాస్తు జెప్పింది.

"అక్కడేముంటాయి"

"చెట్లు ,చేమలు,పులులు పుట్ర వుంటాయయ్య!

బిడ్డా! నీకో ముచ్చట చెప్పనా అడవంటే వనదేవత ఆ అమ్మ మనకు ఇంటికి నీడను,పోయికింద మంటకు వంట చెరకును,వ్యవసాయానికి పనిముట్లను ఎన్నో ఇస్తది. మనిషి పుట్టుక మొదలైందే గా అడవిలోనయ్య, అత్యాశతో ఆ అడవిని గుట్టలను అంతం చేస్తే మనిషిపుట్టుక మళ్ళీ మొదటికస్తది.

ఈ చెట్టు - గుట్ట వున్నంతవరకే మనిషి బతుకు" ప్రేమగా చెప్పింది.

"జంగల్ ఎక్కడుంటది"

"ఊరికి యాభై మైళ్ళ దూరంలో వుంది."

"నేను వెళ్ళనా"

"వద్దు బిడ్డా! అడవి జంతువులచూసి జడుసుకుంటవ్ నువ్ బడికెళ్ళి చక్కగా చదువుకో పెద్దగై నౌకరి వచ్చినంక పోదువు.నాయినకు పరికి పండ్లు తెమ్మంటా కీస నిండా పోసుకుని తిందువటా" అమ్మ బుజ్జగిస్తు అంది.

బల్లోకెళ్ళిన జంగల్ మీద ఆలోచనలే ఆ రోజు చెప్పిన పాఠాలేవి మతికెక్కలేదు. ఎలాగైన అడవిని చూడాలి మనసులో గట్టి నిర్ణయమే అయిన ఎక్కడుంటుందో ఎలా వుంటుందో తెల్వదు. పొద్దు బూకిన ఇంటిదిక్కు చూడలే. అక్కడో చింతచెట్టుకింద రాజమౌళి, రవి, చందర్ పుంజీతం ఆడుతుంటే చూసుకుంట కూర్చున్నాను.

సహజవనరులను విధ్వంసం చేయడం కన్నా వాటిని పరిరక్షిస్తు ప్రత్యమ్నాయం వెతకాలి.

"ఒరేయ్! కిరణ్ వాళ్ళింటి ముందు జనం గుంపు గూడింల్లురా" సురేందర్, తిరుపతి నా దగ్గరికి ఉరికచ్చి చెప్పింద్లు.

నేను పుస్తకాల బ్యాగు అరుగుమీద చిలుక్కొయ్యకేసి పరిగెత్తాను.

ఎడ్ల బండ్లో నుండి దుప్పటి పట్టి సలుగురు మనుషులు పట్టుకుని దించిండ్లు.రక్తం మడుగులో ఉన్నాడు ఆ వ్యక్తి ఎవరా అని పోల్చుకోడానికి ప్రయత్నిస్తుండగానే "సత్యం"అన్నారెవరో.

"అయ్యో సత్యం తాతకి ఏమైంది?"

"జంగల్ లో ఎలుగు కరిచింది"ఎవరో పెద్దావిడ అంది.

అతన్ని మంచంలో పడుకోబెట్టారు.ఆర్.ఎం.పి డాక్టర్ వచ్చి ఫస్టేయిడ్ చేసి పెద్దాసుపత్రికి తీసుకపోవాలంటుండు.నాకు నాయిన గుర్తచ్చి ఇంటికచ్చి నాయిన కోసం వెనుక కొట్టంల పెరట్ల జూసి అమ్మనడిగినాను

"సత్యం తాతను కాపాడి తీసుకచ్చిందే నాయన" అని అమ్మజెప్పేటాళ్ళకు కాస్త ధైర్యమచ్చింది. గద్దెమీద కూర్చుండి గట్టిగా ఊపిరి పీల్చుకున్నాను, మెల్లగా మనసు కాస్త తేలికబడ్డది.'అమ్మ జెప్పింది నిజమే అడవిలకు పోవుడంటే మాటలా ఆ భయంతో నేను ఎప్పుడు అడవిదిక్కు వెళ్ళాలన్న ఆలోచనే చేయలేదు.

×××××

జువ్వి చెట్టుపై పక్షి కండ్లు మిట్కున మెరిసినాయి.

అక్కడక్కడ మిణుగురులు ఎగురుతు వెలుతురు పంచుతున్నాయి.

చెట్టు చాటునుండి ఏదో నక్కో తోడేలో నక్కి చూస్తున్నట్టనిపించింది. ముగ్గురు ఒకరికొకరు సైగచేసుకుని మౌనంగా ఉన్నాము.

జలపాతం హోరు మంటు పరుగు పెడుతుంది.ఈ చీకట్లోకూడా పాలదారల్ల మెరుస్తుంది.

"ఎప్పుడు అడవిని చూసి ఎరగము ఈరోజు ఒక రాత్రి అడవిలోనే గడపడం చెప్పుకోడానికి థ్రిల్లింగానే వుంది కాని మనం ఈ అడవి దాటేవరకు బతుకుతేనే గదా మనం బతికి బట్టకట్టేది" భయం భయంగానే అంది రాధిక.

జలపాతం దగ్గర రెండు మొసళ్ళు భయటకు తొంగి చూసినాయి. అవి ఇక ఆహారం దొరికినట్టే అనుకుంటున్నాయి. అవి మా దిక్కు ఆభగా చూస్తున్నాయి. నేను టార్చి వెలుతురు వేరేవైపు వేసి వాటి దృష్టి మరల్చాను .ఆవి అటుగా వెళ్ళినాయి.

ముగ్గురం ఊపిరి పీల్చుకున్నాము.

అడవి తన ఒళ్ళో వున్న జీవులను నిద్ర పుచ్చుతుంది. కొన్ని జీవులు రోజంతా తిరిగి అలసిపోయినయేమో గాఢనిద్రలోకి జారుకున్నాయి.కొన్ని ఆహారం కోసం ఇంకా అన్వేషిస్తున్నాయి. సింహం గుహలో నుండి భయటకు వచ్చి కాలువలో నీరుతాగి వెళుతుంది.పక్షులు కొన్ని వాటివాటి భాషలో పలకరించుకుంటున్నాయి.

మేము దేవదారు చెట్టు కిందకెళ్ళి మా దగ్గరున్న బ్యాగు అక్కడ పెట్టాము.

అడవి మా వైపు తిరిగింది

"నేను అడవిని మాట్లాడుతున్నాను" అంది.

"మేము చిరునవ్వుతో చెప్పమ్మా"ముగ్గురం ముక్త సరిగా అన్నాము.

"ఈ రోజు నీతో మాట్లాడుతు నీదగ్గర గడపటం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను" సంతోషంగా అన్నాను.

అడవి చిరునవ్వు నవ్వి "హమ్మో!మనుషులా మీరంటేనే ఒకవిధంగా నాకు భయం "

"ఏం ఎందుకు?" చేతులు కట్టుకుంటు అన్నాను

"చూడు మీ మనిషనేవాడు ఓ మహారహస్యం. ఆలోచనలు ఎవరికి అంతుబట్టవు తన గురించి తాను ఎవరికి పూర్తిగా చెప్పుకోకుండానే జీవితాంతం మధన పడి వెళ్ళిపోతాడు.స్వార్థంతో తనకు కావల్సినదానికన్న ఎక్కువ సంపాదించి తరతరాలు తమవాళ్ళే బతకాలనే ఆలోచనలతోనే గడుపుతాడు,ఎంత వరకు న్యాయం చెప్పండి.ఒకరి ఆకలిని ఒకరు చూసినప్పుడే గదా సమాజంలో మనుగడ జరిగేది."

"నిజమే ఈ రోజు మిమ్మల్ని చూస్తేనే తెలిసిందమ్మ" లాలిత్యంగా అన్నాను.

"ఇక్కడ అందరుపోతారు పుట్టుట గిట్టుట అనే ఏదోసత్యం తెలిసినట్టు బాగానే కథలు చెబుతారు కాని అచరణ ఎక్కడ చూపించడే మనిషి" అడవి తన తలను పైకెత్తి ఆకాశం వైపు చూస్తు అంది.

"ఒక్క చెట్టును కొడితే వంద మొక్కలు నాటాలని మీ తాతలు తండ్రుల కాలం నుండే ఒకరికొకరు చెప్పుకుంటు వస్తున్నారు అయినా ఈ రంపపు కోతలు ఆగడం లేదు మీరు ఇప్పుడు అడవులను - గుట్టలను నిర్దాక్షిణ్యంగా విధ్వంసం చేసి మీరు కూర్చున్న కొమ్మలను మీరే నరుకుంటున్నారు.అందుకే మైదానంపై వుండాల్సిన మనుషులు అడవి లోకి వస్తే - అడవిలోని జీవులు జనంలోకి వస్తున్నాయి.

"చెట్టు - గుట్ట ఉన్నంత వరకే మనిషి బతుకు" నాకు అమ్మజెప్పిన మాట గుర్తుకచ్చింది. అడవి ఆలోచన అమ్మ ఆలోచన ఒక్కటే ప్రకృతిని పరిరక్షించాలి.

దూరంగా ఎక్కడో తుపాకి పేలిన చప్పుడు

"ఏంటమ్మా ఆ ..శబ్దం" భయంగా అన్నాను.

"అడవి దొంగలు ఒకరిని మించి ఒకరు నా శరీరాన్ని చిద్రంచేసి ముక్కలు ముక్కలుగా మార్చి గందపు చెట్లు ,టేకు చెట్లు అని మనిషికి అందిన కాడికి అవసరానికి మించి నరుకుతు నా సంపదను దోచుకుని కొల్లగొడుతున్నారు.

"దొంగలా!" అన్నాము మేము.

పచ్చని నా ఒంటిపై ఆ నెత్తుటి మరకలేంటో మనిషిని మనిషి చంపుకునే నైజం ఎక్కడ నేర్చుకున్నారో మృగాన్ని మించిన మృగంలా మారిన మనుషులు తిరిగి మనుషులుగా బతికేరోజు ఏనాడు వస్తుందో కదా" అడవి బాధపడుతు అంది.

"జనాభా పెరిగి పట్టణాలు విస్తరిస్తున్నాయి కదా అందుకే అడవి తగ్గుతుందమ్మ"

"నిజమే! సహజ సంపదను సహజంగానే వాడాలి అభివృద్ధిపేరుతో విచ్ఛిన్నం చేస్తే ఈ భూమిపై తిరిగి సృష్టించని వనరులు చాలా ఉన్నాయి.అవి రేపటి భవిష్యత్తు తరాలకు ప్రశ్నార్థకంగానే మిగులుతాయి ఈ విషయం మనిషికి తెలియదా చక్కగా వ్యవసాయంతో సేద్యం చేయాల్సిన భూములనేమో రియల్ ఎస్టేట్ , వెంచర్ల పేర నిరుపయోగంగా వుంచుతున్నాడు" కోపంగా అంది అడవి.

అడవి చెప్పింది నిజమే కదా మా మనసులో ఆలోచనలు కార్యరూపందాల్చాయి. సహజవనరులను విద్వంసం చేయడం కన్నా వాటిని పరిరక్షిస్తు ప్రత్యమ్నాయం వెతకాలి.

"అడవి దొంగలు ఒకరిని మించి ఒకరు నా శరీరాన్ని చిద్రంచేసి ముక్కలు ముక్కలుగా మార్చి గందపు చెట్లు ,టేకు చెట్లు అని మనిషికి అందిన కాడికి అవసరానికి మించి నరుకుతు నా సంపదను దోచుకుని కొల్లగొడుతున్నారు.

"అమ్మ వనదేవతా మా తల్లి అడవమ్మ మా కండ్లు తెరుచుకుని జ్ఞానోదయం అయింది, ఇప్పటి నుండి సహజవనరులను జంతుజీవజాలాన్ని రక్షించడానికి మా వంతు కృషి చేస్తాము"ముగ్గురం ముక్త సరిగా అన్నాము.

ఆకాశంలో సూర్యుడు మబ్బుల చాటునుండి మెల్లగా భయటకు వచ్చిండు.

సెల్ ఫోన్ లో సిగ్నల్ కనబడటంతో రాధిక "సిగ్నల్ వచ్చింది"అని అరిచింది. తన అరుపు విని ఏనుగు ఘీంకరించింది.

"నేను ఫోన్ తీసుకుని అడవి దొంగలను పోలీస్ లకు పట్టించడానికి అంకుల్ నెంబర్ కు కాల్ చేశాను.తను స్టేషన్లో ఇన్ఫామ్ చేస్తానని ఫోన్ అజయ రాత్రంత కంగారుపడిన విషయం చెప్పి మ్యారేజ్ టైం అవుతుంది త్వరగారండని వాట్సాప్ లో రూట్ మ్యాప్ పంపించి ఓ చోటఆగమని చెప్పాడు.అక్కడకి వేకిల్ పంపుతున్నట్టు మమ్మల్ని అందులో రమ్మని చెప్పడంతో వెం భయలుదేరాము.

అడవి నవ్వింది.

పక్షులు గుంపులు గుంపులుగా ఎగురుతుంటే నెమలి పురివిప్పి నాట్యం చేస్తుంది. ఇప్పుడు అక్కడ ప్రతీ కొమ్మలు ఆకులు పచ్చగా విచ్చుకుని మమ్ము ప్రేమగా పలకరిస్తుంటే మనసు మైమరిచిపోయింది.

- వజ్జీరు ప్రదీప్
9989562991

బడేగే బలహీన వర్గాలు

వ్యవసాయమే దేశానికి ప్రధానం
రైతుకు హలమే మహాబలం.
రంగుల ధారాలే ఆధారం
నేతన్నకు మగ్గమే భాగ్యం.
జగతిన సాగర జలమయం
జాలరికి వలే జీవనాధారం
ఈ సృష్టి అంతా మట్టిమయం
కుమ్మరి కుండలే అమ్మోరికి బోనం.
మనిషికి పనిముట్లే సహాయం
కమ్మరికి ఇనుమే లాభదాయకం.
దేశంలో ఈత తాటి చెట్ల వనం
కల్లే గౌడన్న జీవితానికి సాకారం
మురికి బట్టలతో నిత్యంరణం
చాకలికి చాకిరేవే ఇచ్చు పైకం
ప్రతి గృహానికి ద్వార బంధనం
వడ్రంగికి కలపే శ్రీగంధం
శిరోజాలే మనిషి తలకు అందం
మంగలికి క్షవరంతో కాసుల వరం
వెండి బంగారు నగల ఆభరణం
కంసాలి జీవితం సువర్ణమయం
కుట్టు మిషనుతో వస్త్ర వైభోగం
దర్జికి కత్తెర సూదిధారమే కమనీయం.
మనుజుని పాదాలకు చెప్పులే రక్షణం
మోచికి జంతువు చర్మమే ప్రాణం.
ప్రతి మనిషికి నిత్యవసరం క్షీరం

నిర్వహణ-కందుకూరి శ్రీరాములు
-బెల్లంకొండ సంపత్ కుమార్

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం-కవివారం'లో కవులు పాల్గొని చదివిన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం..

-సంపాదకులు..

తడవనీయండి

వర్షం దంచి కొడుతుంది
వాన ధారలు చీపురులై
మురికినంత వూడ్చేస్తున్నాయి.
మనిషినిలా తడవనీయండి
తడిసి ముద్ద కానీయండి
లోన పేరుకున్నదేమైనా
జారిపోతుంది.
ఎంతకాలం తడిసి
ఎంతకు పోనీ మలినాలను
కాలం జాడిస్తుంది.
అక్షరాన తడిసిన కవులు
వస్తున్నారు కొత్త వాక్యాలతో
మలిన రహిత
ఆవిష్కరణలు చేస్తూ....

-గుండెల్లి ఇస్తారి
9849983874

అసంతృప్తి

తొక్కి పెడుతున్నానని
మరీ ఎగిరి పడకు
గుప్పెట్లో బంధించాననే
ఆనందం క్షణభంగురమే
నేలను తాకిన
బంతి పైకి ఎగరక మానదు
అణచివేత ఎప్పుడూ నివురుగప్పిన నిప్పే!
మితిమీరిన పెత్తనం పెను ప్రమాద సూచిక
సమాజాలు ఎన్ని మారినా
సందర్భాలు షరా మామూలే
హెచ్చుతగ్గుల తరాజులో తూగలేనప్పుడే
అసంతృప్తి అనే అగ్గిరాజుకునేది
అవసరం అంతర్మథనమై ఒక్క విరుచుకుంటే
ఆలోచన ప్రభంజనంలా విజృంభిస్తుంది
ఆధిపత్యపు పోరులో రాజీపడలేని
తత్వం సతమతమౌతూనే
కొత్తదారుల కోసం వేట మొదలు పెడుతుంది
దిగిన ఊడల జాడ కోసం సాగే శోధనలో
కూకటి వేళ్ళతో పెగిలించే
దండు సంఘటితమై రామదండులా మారి
ఉధృతమైన ఉప్పెనై నిండా ముంచేస్తుంది

-రాధికాసూరి

మాల్ ప్రపంచం

ఒకసారి అడుగెడితే
అది మరోప్రపంచంలోకి
నెట్టేస్తుంది.
రంగులతో
హంగులతో మైమరిపిస్తుంది.
కంప్యూటర్ గేమ్స్
షూటింగ్స్ ...ఛేజింగ్స్ ...
పిల్లలని రకరకాలుగా కట్టిపడేస్తుంది.
మట్టితో ఆడినా
నీళ్ళ తో ఆడినా
డబ్బులు చెల్లించాల్సిందే ఇక్కడ
చేతిలో రొక్కం కనబడదు
కార్డులు ట్యాప్ చేయడమే.
వేల రూపాయలు చిల్లర్ల మాదిరి
కడుపు నిండదు చేతికి రాదు
సంతోషమైతే క్షణికమే
బయట కార్చిచ్చులలా మండినా
కలవరపడని
నిండుతనం పరుచుకుంటుంది.
కోరికల వలయాన్ని సృష్టిస్తూ
చేస్తుంది నిశ్శేష్టురాలిగా
నగరంలో కమ్ముకున్న
పలకరింపుల్లేని శబ్ద నిశ్శబ్దపు
జాడల్లో విచ్చుకున్న
కృత్రిమలోకం
ఊపిరి కూడా బంధించేసినట్టు
వెలుపలికి రాగానే
చినుకు వర్షంతో
తడిసిన నేను
ఒక్కసారిగా మేల్కొన్నాను
పల్లెతలుపులతో
నిర్బంధంలేని నగరంలో
చుట్టూ ఉన్న ఆధునిక వస్తువులలో
నేనొక వస్తువులా ఉండిపోయాను.

- కె. భానూజ

నదిని గాయం చేశారు

కాదంటే మాకక్కరలేదు
నదిలో అలలను నేల మీది చెట్టును
గాలిలో పిట్టను నీటిమేఘాలను
వెన్నెల తిన్నెలను
ప్రవాహ స్వప్న గీతాలను
నువ్వే మలుపుకో !
నదిని గాయపరిచారు
మనిషిలో రక్తం పారినట్టు
నదిలో నీరు పారుతున్నది
మనిషికి స్పందనలున్నట్టు
నది కెరటమై కొట్టుకుంటున్నది
నది భాష జీవం
నది ఘోష జీవం
నది ఊపిరి జీవం
నది ధ్యాస జీవం
మనిషికి నదికి
ధాతు వొక్కటే ప్రాణం
ప్రాణం పరాయిదైన దగ్గరనే
ఉసురుతీరుతున్నది
పచ్చని చీర మడి కట్టినోళ్ళం
చింపుల విస్తరి చేసి
మైల పరచలేదు
నీటి వంపు గట్టు పొడవునా
తివాసీ లేసి
దిక్కుల అనంత శ్వేదవిత్తుల
ముత్యాల హారాలు కట్టినోళ్ళం
పంచభూతాలను తెగ నమ్మి
లేని పరమాండానికి చేయి చాప లేదు
గుండు మీద
గుండు జాలు ఊటల తానమాడి
పూజించిన పర్వతాల గుర్తులు చూడు
అమ్మగ నమ్ముకొని లోన దాచుకున్న
గంగమ్మ పంట పండుగలు చూడు
గౌరమ్మ పూల పండుగలు చూడు
అడవి శక్తిగా చెట్టుకు మొక్కి
సాగిలపడ్డ అచ్చులు చూడు
నేలకు ఆకాశానికి నడుమ మోకరిల్లి
మెతుకు కోసం ఆపేక్షణలలికిన
మట్టిని చూడు
పిడేలు పీడేలుగా కాపాడినోళ్ళం
పాత కొత్తల వంతెన మూసీ
ఆనవాళ్ళ చాలు సాగనీ
రియల్ ? పర్యాటక మార్కెట్టుకీ నడుమ
కొత్త వంతెన లొద్దు ప్రభూ!
మంకు కాలరాత రాయసకాడు
ఎక్కడున్నడో కనపడడు
ఉదయమై కళ్ళలో మెరిసిన ఆశ మీద
హాయిగా నడుస్తున్న నౌక అస్తమయమైనట్టు
బతుకులు మునిగిపోతున్నాయి
నెపం విసురు రాయి నెవరి మీద
మోపుతారు !
మూస్తే పోయేది కాదు
మూసీ
శతాబ్దాల చరిత్ర
మున్నాళ్ళ ముచ్చట కావొద్దు
థేమ్స్ జీయోన్లా స్వచ్ఛమైతే చాలు
అగడుగొన్న విపణి రంపపు చక్రాల నలిగి
పాలు పెట్టిన భోజ్యం కావొద్దు
సాగై తాగు నీరైతే చాలు
జీవవైవిధ్యం పచ్చిపాల
పొదుగు వాసన లొస్తే చాలు
ఫ్యాక్టరీ మాలిన్యాలొద్దు ప్రభూ!
శ్రమైక జీవన సుందర జోస్ల
నగర సుందరీకరణ
ప్రాణవాయువులు వీచాలే !

-బెల్లంకొండ సంపత్ కుమార్
99085 19151

ఆమె నవ్వు సూర్యకాంతం పువ్వు

వెండితెరపై అత్త పాత్ర వెలుగు
వెలిగించిన సూర్యకాంతం
గయ్యాళి గడసరి కపట పాత్రలకు
ప్రాణం పోసింది ఆమె నటన
గాంభీర్యం పశ్చాత్తాపం లోను
ఆమెకు ఆమె సాటి!
నిజజీవితంలో
మంచి మనసున్న అత్త
ఎడమ చేయి వాటం
ఆమెకు కలిసి వచ్చిన అదృష్టం
సహజ సంభాషణ చతురత
హాస్య రస శిరోమణి బిరుదాంకిత
అత్త పాత్రకు తిట్టిపోశారంటే
ఆ పాత్రలు సజీవ శిల్పాలు!
తెరపై గయ్యాళితనం
నిజజీవితంలో మనసు నవనీతం
కష్టాలు పంచుకోవాలి అని
ఎందరికో సహాయం చేసిన దాత
గుండమ్మ కథ ప్రేక్షకుల గుండెలపై
చెదరని ముద్ర వేసింది
ఆమె నవ్వు సూర్య కాంతం పువ్వే!
అత్త పాత్ర హడలెత్తించే చంద్రహాసం!
తెలుగింటి అత్త అంటే సూర్యకాంతం

-పి.బక్కారెడ్డి
9705315250

పలకల నుంచి పలుకుల వైపు

గాలి ఉంది పీల్చుకోవటానికే !
నేల ఉంది నడవడానికే !
తీగలో
నాదముందని అనుకుంటామా ?
గాలిలో
గానముందని కలగంటామా?
అత్త తాతలో
ఆణిముత్యం
ముంటుందని ఊహించామా?
పశు పక్షులో మనుషులో
ప్రాణప్రదంగా
స్వేచ్ఛగా జీవించాలి !
సాగరమో సమీరమో
చైతన్య కేతనమై ఎగరాలి !
ధరిత్రో చరిత్రో
రాజుకొని రాజుకొని
వెలుగుతూ ఉండాలి !
భూమ్మీద నిలబడి
ఆకాశంలోకి హాయిగా తలెత్తి
చూడాలి కదా !
గొంతులోంచి ఒలికి
మాటల ఊటలు
నదిలా ప్రవహించాలి కదా !
పక్కనే పారుతున్న నది
ఎవరిదై ఉంటుంది
మనసారా వింటున్నా
భాగవతం ఎవరిదై ఉంటుంది
ఎవరి బతుకు వారిది కాకుండా
చైతన్య రహితుడ్ని చేసి
శవప్రాయం చేసి
ఊరడింపులతో బుజ్జ గింపులతో
ఒక ప్రహసనం
ముగింపులేని నాటకం కాకూడదు !
మన ఆవేదల్నీ ఆకాంక్షల్నీ
నాసబెట్టిన వెనుకబాటుతనాన్ని
గమనించిన కాలం
ముందడుగు వేస్తున్న మైదానమై
యుద్ధభూమిగా మారాలి !
మనిషి వీరుడవటమంటే
ఇదని చరిత్రకెక్కాలి !
విత్తు నాటింది మొదలు
మొక్క మొలచింది
తరువాయిగాపూలుపూయాలి
కాయలు కాయాలి.
వటపత్రాలు
శేషతల్పాలు అంపశయ్యలు కారాదు
అందలాలు ఆసందాలు కావాలి !
స్వేచ్ఛా స్వాతంత్ర్యులు
బానిసలు కాకూడదు
మొగ్గలు విచ్చుకొని
పూల పరిమళాలై వెదజల్లాలి !
పలకల చిలుకలు ఎలిగెత్తే
పలుకులు కావాలి !!

-కందుకూరిశ్రీరాములు

మేక రామస్వామికి నివాళి



హైదరాబాద్, నవంబర్ 13: సోమవారం రామస్వామి ఉదయం ఏడు గంటలకు కన్ను మూశాడని మిత్రులు సాహి బాబా, సూర్య ప్రకాష్, కందాళై ఒకరి తర్వాత ఒకరు చెప్పడం నా మనసు కకా వికలైంది. తొంభైరెండేళ్ల మిత్రుడు. స్నేహశీలి. ఆదర్శ వాది. చలనశీలి. రామస్వామి ప్రజాసేవ చేయాలని, గ్రంథాల యాల రూపురేఖలను మార్చాలని కలలు గన్నాడు.నలుమూలల ఉన్న సాహిత్య కారుల్ని నిజామా బాదుకు రప్పించి వాళ్ళ చేత ఉపన్యాసాలు ఇప్పించ్తవాడు.యువ కవులలను, కవయిత్రులు పోటీలు ఇర్వహించి బహుమతులిచ్చి ప్రొచ్చహించే వాడు. ఎప్పుడు వీడు నా వాడు. వీడు కాదు అన్న భావన ఆయనలో ఉండేది కాదు. ఆయన గొప్ప సాహిత్య కార్యకర్త. మనో నిర్మలత్వం వల్ల నిజామాబాదులోని అన్ని సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేవాడు. ఇందురుభారతి తెలిరోజుల్లో మంచి కవిత్వం రాశారు గానీ అప్పటినుండి నేటికి ఇందూరు భారతి సాహిత్య కార్యకర్త గానే జీవించాడు. ఆయన అనేక పత్రికలకు ఏజెంటు కూడ. అరుణోదయ బుక్ స్టాల్ అంటే రామ స్వామే.రామస్వామి అంటే బుక్ స్టాలే. చిన్న తనంలో డబ్బులుండేవి కావు. ఆయనా ఆయన తమ్ముడూ బుక్ స్టాల్లో రూపాయి ఖర్చులేకుండా అన్ని పత్రికల్ని చదివే వాన్ని. నిజామా బాదు కవి మితుల అడ్డ అరుణ బుక్ హౌజె. ఆయన కవిత్వాన్ని వదిలేశాడు గానీ ఆయన కుమారుడు అరుణ్ కుమార్ కు కవిత్వం అబ్బింది. ఆయనే అంటే ఆయన కుమారుడు కూడా ఎక్కడ సాహిత్య సభ జరిగినా అక్కడికి వచ్చేవాడు. కవితను తప్పక నాకు వినిపించేవాడు. కవితాసంపుటి వేస్తాను వేస్తాను అనుకుంటూ వెళ్లి పోయాడు. రామస్వామి ఆషాక్ నుంచి కోలుకోవడానికి చాలా కాలం పట్టింది.ఇందూరు భారతి సంస్థను ఒక్కడే ముందుండి నడిపాడు. ఎన్నెన్నో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడు.నా దూది మేడ హిందిలోకి అనువాదమైనపుడు గొప్పగా శీల వీర్రాజు గారిచేత ఆవిష్కరణ సభ పెట్టాడు. ఎన్నోమార్లు ఇందూరు భారతి సాహిత్య సభలకు పిలిపించి ఉపన్యాసాలు ఇప్పించాడు. నన్నెంతో ప్రోచ్చహించాడు. చాలామంది సంస్థలు పెట్టి తన ఎదుగు దలకు వాటిని వాడుకుంటారు గానీ రామస్వామి మాత్రం సంస్థ నుంచి ఏమి ఆశించ కుండా చివరి శ్వాస విడిచేంత వరకు నిష్కామ సేవ చేశాడు. నాకు నెలలో ఒకటి రెండు సార్లు తప్పక ఫోన్ చేసేవాడు. అమెరికాకు వెళ్ళినా చేసేవాడు. ఈ రోజుల్లో ఏదైనా పత్రికలలో నా రచన పడితే తప్పక కట్ చేసి పంపేవాడు. అంతే కాక నలుగురికి వాట్సాప్ లో పంపేవాడు .ఇంత వయసు మీద పడినా ఇందూరు భారతి ఆగిపోకూడదని ఎప్పుడు ఏదో ఒక సాహితీ సభ నిర్వహించాలని తపన పడి శ్రమించే వాడు. ఇంతటి సాహితీ మహనీయున్ని నేను చూడలేదు. ఆయన సాహిత్యానికి చేసిన సేవ అపారం. దాశరథి కృష్ణమాచార్య పైన ఒక ప్రత్యేక సంచిక తీసుకు వచ్చాడు. నిజామాబాదు ఒక గొప్ప మాహనుభావున్ని కొల్పుయింది. ఆయన జీవితం వ్యక్తిత్వం సాహిత్య సేవను ఎప్పటికీ నిజామాబాదు కవులు కథకులు నవలాకారులు గాయకులు సాంస్కృతిక రంగాలలో శ్రమించేవారు మరువరు. ఆయన అమరుడనే భావిస్తాను. మేక రవీందర్ గారు, సుధాకర్ గారు ఆయన ఆశాయలను కొనసాగించాలనీ వారితో కలిసి పని చేయాలని నా ఆకాంక్ష. రామస్వామి గారికి హృదయ పూర్వక నివాళి. ఆయన కుటుంబాకికి శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. అమేరికాలో ఉ న్న ఆయన కూతురు తండ్రికి చేసిన సేవలు మరువలేనివి. రామస్వామి అమరుడు. ఇందూరు కవుల హృదయాలలో చిరస్థాయిగా జీవిస్తాడు.

రామస్వామి అమర్ హై

- డా॥ నాళేశ్వరం శంకరం
సెల్: 944045 1960

మరో చేనేత కార్మికుడి ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 13: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదరణ కరువై నేతలన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన చేనేత రంగం నేడు ఆర్డర్లు లేక వెలవెలబోతున్నాయి.తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరో నేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జిల్లా కేంద్రంలోని ఎర్రం కొమ్రయ్య (55) అనే వ్యక్తి ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

అడ్మిన్: రమాదేవి
8985613123

సాహిత్యం, సామాజిక నిర్వహిస్తున్న

'బుధవారం బాద్షా'

పోటీ ఫలితాలు

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

.నీ జాడకై..

బంధుమిత్రుల సన్నిధిలో
వేద పండితుల సాంగత్యంలో
వేదమంత్రాల సాక్షిగా
మూడు ముళ్ల బంధంతో
ఏడడుగులు వేసి
మనమిరువురము ఒక్కటైనాము.
అర్ధనారీశ్వరుల ఓలే
ఆదర్శంగా జీవిస్తూ
ఆత్మీయులలో పేరుగాంచినాము
కష్ట సుఖాల జీవిత కడలిలో
చుక్కానిలా వెంట వుంటూ
నా జీవిత నౌకను ఆనందతీరం
చేర్చడంలో దిక్సూచి వైనావు.
అడుగులో అడుగు వేస్తూ
నా నీడలో నీడవై ఏకమైనావు
మదిని ఆనందడోలికల్లో తేలియాడించి
ఊహల ఊసుల్లో మనసు మురిపించి
మైమరపించావు.
కాలగమనంలో అనారోగ్యం
కాలసర్పంలా కాటువేసి
నా నుండి దూరమైనావు.
నీవు లేని జీవితం నిస్సారమై
నిర్లిప్తమై నే కృశించిన వేళ
నిన్నటి నీతో నడచిన అడుగుల్లో
నీడను వెతకమని
మది గోలపెడుతోంది.
నీ జాడకై.... నిన్నటి నీడకోసం
కళ్ళల్లో వత్తులు వేసుకుని
వెతుకుతూ...
మదిలో ఆశల జ్యోతులు
వెలిగించుకుని...
హృదయంలో ఆశల ఊపిరి పోస్తూ
వేచి చూస్తున్నాను...!!

-లక్ష్మి పద్మజ దుగ్గరాజు

మనసంతా నువ్వే

నిన్నటి నీడలో నా తోడువై తోచావు
మదిన మధుర భావాలు రేకెత్తించావు
నిన్నటి నిద్రలో స్వప్నమై వచ్చావు
నిదుర లేని రాత్రులను మిగిలించావు
పగలు రేయి లేక తలపున నిలిచావు
పులకింతల గిలిగింతలు పుట్టించావు.
ఏ పూర్వ జన్మ పుణ్యమో
ఏ తథాస్తు దేవతల దీవెనో
కళ్ళముందు సత్యమై సాక్షాత్కరించావు
తొలి చూపులోనే మురిపించావు
తొలి నవ్వుతోనే పలకరించావు
తేనెల మాటల
ఊటలతో మత్తుజల్లావు.
నిన్నటి నా నీడవై తోచి
నేడు నా నీడవై నడిచి
కమ్మని కౌగిలో కరిగించి
వెండి వెన్నెలను కాయించి
నీ వలపులో ఓలలాడించి
నా తలపులలో నివసించి
నా ఆరవ ప్రాణమై నిలిచి
నా నీడే నువ్వై పోయావు
మనసంతా నువ్వే నిండావు.

-జె వి కుమార్ చేపూరి

నిన్నటి నీడలో

గతం అవగతమైతే
కాలం నీ వశమైపోయి
పరుగులు తీసే ఆధునికాన్ని
అందిపుచ్చుకోవచ్చు.
భూతమై విశ్వమంతటిని
గడగడలాడించిన వైరస్
హద్దులు దాటి ఆటలాడించింది
అదుపుతప్పి వారిని
అందకుండా చేసింది.
బంధాలన్ని బావురుమంటు
ఎవరికివారు యమునాతీరుగ
చెల్లాచెదారమైన బతుకులు
ప్రకృతి విలయానికి విలవిలలాడింది.
మార్పుతో మంచిజరిగితే
మరోచరిత్ర నిర్మాణం చేసి
మనిషి ఉన్నత శిఖరాలెక్కి
మరో ప్రపంచాన్ని నిర్మిస్తాడు.

-డా.బి.సుధాకర్

మ్రానునై పుడతాను

నిన్నటి నీ నీడలో
సేద తీరిన బాటసారిని
మొక్కగా నీవున్నప్పుడు
పూజకు పూలనిచ్చి
ఇంటిముందు అందంగా
అలంకరించబడిన
పచ్చని చెట్టువి!!.
ఎదిగినకొద్దీ
ఒదిగుండాలని
పెరిగిన కొమ్మలను
తలదించి నీడనిచ్చిన
నేస్తానివి
ఎండా వేడి నుండి
రక్షించుటకు
చల్లని గాలినిచ్చి
నా ఊపిరి పీల్చుకొనుటకు
ప్రాణవాయువునిచ్చిన
ప్రాణదాతవు!!.
ఆకలేస్తే ఆదరించి
పండ్లనిచ్చి కడుపునింపిన
కన్నతల్లివైనావు
నీపై
రాళ్ళు విసిరిన వారికైన
ఉపకారంచేసి....
పరోపకారబుద్ధిని
త్యాగాన్ని నేర్పిన తరువా
నీ త్యాగం మరచి
చేసిన మేలును మరచి
నీకు కీడు తలపెట్టినా
తనువు చాలించినా
నీ తనువులోని
అణువణువు
అందించిన
త్యాగమయీ
నన్ను క్షమించమ్మా
మరు జన్మంటే
నీ తోడుగా మ్రానునై
పుడతాను!!.

-మద్దెల సరోజన

కనిపించే దైవం

ఏశక్తికైనా
కొలమానముంటుందేమో..!
ఏ బలానికైనా
ఆదీ అంతం తప్పదేమో..!!
అనంతమైనదీ
ఆదీ అంతం లేనిదీ
ఎప్పుడు మొదలైందో
చెప్పలేనిదీ అంతమెప్పుడో
ఏ శాస్త్రానికీ అందనిదీ
ప్రకృతిలో భాగమా!
ప్రకృతిని శాసించేదా!
మండే గ్రహమా!
ప్రతి ప్రాణికీ జీవం పోసే దైవమా!!
అంతుచిక్కనిదీప్రశ్నకు
ప్రశ్నే జవాబుగా మిగిలేది
యుగయుగాలుగా కొలువబడుతుందీ
ప్రత్యక్ష దైవంగా పిలువబడుతుందీ
ఎప్పుడు పుట్టిందో
ఎలా ఆవిర్భావం జరిగిందో
శూన్యంలో ఎలా ఉండగలుగుతుందో
ఇంకెన్ని యుగాలకు
వెలుగులు పంచుతుందో
ఎడారి గ్రహాలను
తనచుట్టూ తిప్పుకుంటూ
భూమి పైనే ప్రేమెందుకో
ఊహలకే అందనిది
ఎంత ఉపయోగించినా తరగనిదీ
దోచుకోలేనిదీ
దాచుకుంటే ఉపయోగపడేది
నిద్ర లేస్తూనే వందనం చేయాల్సింది
సాగిలపడ్డా రుణం తీరనిది.

-గుర్రాల వేంకటేశ్వర్లు

మూసీ సుందరీకరణ!

చారిత్రాత్మక
కోటిన్నర జనాభా
జల స్వరూపం,
మహత్తర ముచికుందానది,
250 కిలోమీటర్ల పొడవున
పయనంతో
పారుతూ ఇక్కడి నేలను
పవిత్రం చేస్తూ
నాటి చరిత్ర పుటల్లో
నిలిచిపోయింది!
మెట్రోపాలిటన్ నగర
జలతరంగిణులు,
నాలుగు వందల
ఏండ్ల నగరానికి
మహారాణీయై వర్ధిల్లిన
చారిత్రక నదీమతల్లి,
53 కిలోమీటర్ల పొడవున
నగర సౌందర్యాలను
ఇనుమడించిన
ఒకప్పటి జలరాజం,
అనంతగిరి కొండల్లో
ఉద్భవించి
పాతబస్తీ ని పలకరిస్తూ
వాడపల్లి క్షేత్రం వద్ద
కృష్ణమ్మ ఒడిలో
చేరే పవిత్ర నదీమతల్లి!
జంటనగరాల్ని
పావనం చేసిన
ఒక నాటి సాగు,
త్రాగు నీటి గంగ సముద్రం!
కుతుబ్ షాహి, బహమనీ,
మొగలాయి,
నిజాం రాజుల కాలంలో
నల్లటి వర్ష మేఘమై,
రుతురాగమై,
బంగారు వెలుగులు
విరజిమ్మిన
మహత్తర జలపుష్పం!
చాదర్ ఘాట్ బస్తీలో
మూసీ చారపలుకుల్లా
పురాణా పూలై, నయాపూలై
నగరానికి వారధిగా
నిలిచిపోయింది,
భాగ్యనగర హైదర్ రాణీగా
రాజసౌధాల్లో అపూర్వ
స్మృతులను మిగిల్చుకొంది!
మూసీ సీమంటే
సుల్తాన్ రాజకుటుంబాలకు
దారి దీపమై,రాజదండమై
ఉద్యానవన శోభన యవ్వనియై,
జవజీవమై నిలిచిపోయింది!.
జనవాహిని గొంతు
తడిపి దాహార్తి తీర్చిన
కృష్ణమ్మ ముద్దుల బిడ్డ!
రంగారెడ్డి, జంటనగరాలు,
నల్లగొండ జిల్లాల
ప్రాణహిత స్వరూపం!.
వంద ఏళ్ల కిందటే
జలగండాలను ప్రారద్రోలే
ప్రసిద్ధ ఇంజనీయర్
మోక్షగుండం విశ్వేశ్వరయ్య
పుణ్యమాయని
హైదరాబాద్
మూసీ స్వరూపాలై
ఉస్మాన్ సాగర్,
హిమాయత్ సాగరాలు
సరికొత్తగా ప్రభవించాయి,
జల సిరులొలికించాయి!,
మూసీ అంటే
మురికి రూపం కారాదు,
పారిశ్రామిక వ్యర్థాల
కేంద్రం కారాదు,
వంద ఇరవై ఏళ్ల
కిందటి వరదల్లో
భాగ్యనగరాన్ని
గడగడలాడించిన
ముచుకుందా నది నేడది
కాలుష్యం తో తెగ బలిసి
వ్యర్థ మురికి కూపాల
కడలిగా మారింది!
యమలోకపు వైతరణీ
సదిగా అవతారమెత్తింది!.
పులులు, సింహాలు తిరగాడిన
అనంతగిరి అడవుల్లో
పర్యావరణం
ఉట్టి కెక్కుతోంది,
దామగుండం అడవుల్లో
వేలాది పచ్చల
ఆభరణాలు జాడా
పత్తాలేకుండా మసై పోనున్నాయి!
పాలకుల సన్నాయి
నొక్కుల స్వరాలతో
పచ్చధనం పరిమళిస్తుందా?.
మూసీ లండన్ లోని
థేమ్స్ నదిలా అసలు సిసలైన
దేహకాంతులతో పునర్జీవించాలి!
మూసీ తీరాన్ని
ప్రాకృతిక సౌందర్యాలతో
పల్లవించేలా చేయాలి!.
ప్రార్థనామందిరాల నుండి
సుప్రభాత నాదాలు ఉస్తాద్
బిస్మిల్లాఖాన్ షెహనాయి
సంగీతమై
మూసీ అలలతో మమైకమై
పునీతం కావాలి!.
మూసీ భజరంగబలి
వజ్రకాయమై పోవాలి!.
కల్లబొల్లి రాజకీయాలకు
మూసీ తీరం కరిగి పోరాదు,
జలనిధియై పవిత్ర భారతియై
తన బతుకు పయనాన్ని
యథావిధిగా కొనసాగిస్తూ పుండాలి!
నేతల కబ్జాలకు,
దురాక్రమణలకు,
అపార్ట్ మెంట్,
కాన్వెన్ష నిర్మాణాలకు,
విహారాలకు లాభసాటి నెలవై.
బలికారాదు!
మూసీ మురికి కూపాల
నుండి మేల్కొలపాలి!
మూసీని స్వచ్ఛంగా ఉతికిన
ఇస్త్రీ బట్టగా మార్చాలి,
స్వచ్ఛ ధనాలతో
మహానంది నీటిలా మార్చాలి!.
మూసీ ప్రక్షాళనకై
ప్రభువులు కంకణం
కట్టుకోవాలి!
సమగ్ర కార్యరూపానికి
సుస్థిరమైన
పునాదులు పడాలి!
మూసీ సుందరీకరణం,
మూసీ జలాల ప్రక్షాళనం
వారణాసి గంగలా మారాలి!
మూసీ నది జలతరంగిణులు
మళ్ళీ మూర్తిభవించాలి!.
సాంస్కృతిక పునర్జీవనానికి
మూసీ నది అజేయ గోల్కొండ
దుర్గమమై
కోహినూర్ వజ్రంలా మెరవాలి.!
మూసీ రివర్ ఫ్రంట్
అహమ్మదాబాద్
పవిత్ర సాబర్మతీ నదిలా
మళ్ళీ నవీణ్నంగా
చరిత్ర పుటల్లోకెక్కాలి!
సహజ సౌందర్యాలతో
పుణికి పుచ్చుకోవాల!
మూసీకి మంచిరోజులు
రావాలని
కోరుకుందాం!

- సంకేపల్లి నాగేంద్రశర్మ
80748 26371

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1315వ రోజు 'సౌరశక్తి' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'నిండు కుండ' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సవ మూహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 9441046839

జవం జీవం

గాఢాంధకారమైన లోకం
భూలోకం
తల్చుకుంటే భయం
ఈ ప్రపంచంలో
ప్రాణికోటిమాయం
శక్తి భుక్తి జీవం జవం
ప్రాణాధారం
ఆదిత్య హృదయంతో
రాముడు
నేలకూలిన రావణుడు.
అంధకార పొరలు చీల్చి
దివాకరుని ఆగమనంతో
వర్షాలు హర్షాలు
పచ్చని చెట్ల పొలాలు
భూమాత ఉదరంలోంచి
విత్తులు మొలకెత్తి
ఆహారం తయారీతో ఎదుగు.
ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో
సూర్యుని నుండి శక్తి
రామగుండంలో
ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ తో విద్యుత్తు
తీర్చు ఇక్కట్లు.

వేడి.. వాడుక

ఎండలు మండిపోతున్నాయంటూ
ఆపసోపాలు పడుతున్న మనం
ఆదిత్యుడు ఎన్నో విధాల
మన జీవన విధానానికి
ఉపయోగపడుతున్నాడని
గ్రహించుకోవాలి
మనం అందుకోగలిగితే
సౌరశక్తి అమోఘం.
గ్రీక్ రోమన్ దేశాల వారు
తొలిరోజుల్లో
సౌర శక్తితో దీపాల వెలుగులు
కరీంనగర్ కళాశాల లో
తడిసిమోపెడు కరెంటు బిల్లుకు
వేశాయి బ్రేక్ సౌరపలకలు
జలతాపకంతో
ఇంటి పైకప్పుపై
వేడినీటి ఏర్పాట్లు
హీటు పంపుతో
వేసవిలో చల్లనిగాలి.
పదిహేడేళ్ల రాందాన్ లోథా
రాజస్థాన్ చిన్నోడు
పాతసైకిల్ పరికరాలతో
పురుగులమందు
పిచికారీ ఎరువులు చల్లడానికి
సౌరశక్తి సాధనం తయారుచేసి
పొందాడు ప్రశంసలు.
భూతాపం తగ్గాలి
ప్రకృతితో మమేకమై
అయాచితంగా లభించే
సౌరశక్తిని వినియోగిస్తూ
కాలనీలు గ్రామాలు
విద్యుత్ కాంతులతో కళకళ
వృధా కరెంట్ ఖర్చు కి ఫుల్ స్టాప్
సూర్యుడికి హాట్సాఫ్.

-ఎ.రాజ్యశ్రీ

భూతద్దాల ద్వారా
సూర్య కిరణ సమీకరణ
20వ శతాబ్దిలో గణనీయం
సౌరశక్తి వాడకం.
యాభైలలో
సిలికాన్ సెల్
సూర్య శక్తిని నేరుగా విద్యుత్తుగా
పరివర్తన
విప్లవాత్మకమైన మార్పు.
సూర్యుడి ద్వారా ఫోటాన్ల విడుదల
వీటిని విద్యుత్తుగా మార్చుకునే ప్రక్రియే
వ్యాపారాలకు గృహాలకు కరెంటు
సూర్యశక్తిని విద్యుత్తుగా మార్చేది
సెమీ కండక్టర్ పరికరాలు
ఫోటో వోల్టాయిక్
పీవీ కణాల ఉపయోగం ఒక పద్ధతి.
బ్యాటరీ సహాయంతో
సౌర శక్తి నిల్వ
పెయింట్ ద్వారా, కిటికీల ద్వారా
సౌర శక్తి వినియోగ పద్ధతులు
ఇళ్ల పైన అమర్చిన
ఫలకాల ద్వారా సౌర శక్తి
సౌరశక్తితో
కొంత మటుకు తీరిన
విద్యుత్ కొరత.

- డా.సి.వసుంధర

సహకారి

అంచనాలకు అసాధ్యం సౌరశక్తి
ఇంధనాల కొరతలేని
అంతులేని యుక్తి
అభేద్యమైన
పరమాణు కేంద్రాల ఫ్యూజన్
జోడించింది ఉష్ణతాపాల ప్రయుక్తి
వినయ విసప్రతలున్నా
చేజిక్కే లేశమాత్ర ప్రయోజనం
సృష్టి, స్థితి, లయల మూలాధారమై
మనందరి ఉనికికే మూలకారకమై
అనంత ప్రకాశాల
ప్రజ్వల ఊర్జాల
అనురక్తి, విరక్తిల
దేదీప్యమాన పంక్తి.

అమృత గుళిక

సూర్యుడే శక్తి
వెలుగుల పంపకం
అవనిపై జీవం
అందరిలో ఆశీర్వాదం
పగలును వెలిగించే ప్రకాశ కాంతి
సమస్త జగాయానికి
శాంతియుత సాన్నిధ్యం
పచ్చటి పంటలకు జీవరసం
సూర్య రశ్ములోనే వెలసే ఆ ఉత్సాహం
ప్రకృతి అందించే
వెలుగు అందరికీ ప్రేమాభరణం.
సూర్యకాంతి మార్గంలో సాగాలి మనం
ఈ మహత్తర శక్తిని గౌరవిస్తూ పయనం.
ప్రతి కిరణంలో
ఆశ, కొత్త స్వప్నాల పుట్టుక
సమస్తలోకంలో
వెలుగులు